ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 211

సోమవారం 4-11-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయా పైసలు



కామరాజ్ పథకం అమలవుతున్న తీరుపట్ల ఎ.ఐ.సి.సి. సంతృప్తి

కాంగ్రెస్‌వారిలో సేవాతత్పరత అభివృద్ధి

లక్ష్యమని శ్రీ సంజీవయ్య వివరణ

5, లేక, 10 ఏళ్లకుమించి పదవులలో ఉండరాదన్న నియమం పెట్టాలని మొరార్జీ సూచన

సంస్థలో, ముఠాలను, వామ, దక్షిణవర్గాలున్నవన్న ప్రచారాన్ని మట్టుపెట్టాలని మాజీఆర్థికమంత్రి హెచ్చరిక

జైపూర్, నవంబరు 3 :

కాంగ్రెస్ పునరుజ్జీవనానికి తలపెట్టిన కామరాజ్ పథకంపట్ల, అది అమలుఅవుతున్న తీరుపట్ల అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఇవాళ ఆమోదం వ్యక్తపరచింది. అయితే కొందరు సభ్యులుమాత్రం, రాష్ట్రాలలో ముఖ్యంగా యు. పి., బీహార్‌లలో మంత్రివర్గాల నిర్మాణం పద్ధతిపట్ల విమర్శ చేశారు.

కామరాజ్ పథకంపై కార్యవర్గం తయారుచేసిన పత్రాన్ని ఇవాళ ఉదయం మూడుగంటలసేపు చర్చ జరిగింది. తిరిగి సాయంత్రం 3 గంటకు సమావేశమవుతుంది.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ మొరార్జీదేశాయ్. ఎవరూ ఐదు లేక 10 ఏళ్ళకుమించి అధికారంలో ఉండకుండా ఒక నియమం ఏర్పరచాలని సూచించారు. కాంగ్రెస్‌లో దక్షిణపక్షం వామపక్షంఅంటూ, మాట్లాడటాన్ని నిరసిస్తూ, అది ప్రధానమంత్రిని ఏడగొట్టాలనిచేస్తున్న పనేనన్నారు.

సంస్థలో ముఠాలను, వామ, దక్షిణపక్షాలంటూ సాగే ప్రచారాన్ని మట్టుపెట్టాలని ఆయన హెచ్చరించారు.

ఆ తూ కాంగ్రెస్ సంస్థ సమావేశం ఈ ఉదయం 9 గంటలకు ఇక్కడ ప్రారంభమైంది. ఈ సమావేశం ఇవాళ రేపు ఇక్కడ జరుగుతుంది.

ఈ ఉదయం సమావేశం 'మహిళా వ్యవస్థాపనదినం' 'వందేమాతరం' గీతాలాపనతో ఆరంభమైంది. ప్రేక్షకులకు ఎదురుగా వేదికపై మహాత్మాగాంధి చిత్రపటాన్ని అలంకరించారు. ప్రతినిధులు యావన్మంది వందిరికింద ఆశీనులైనారు. ఈ పందిరి మెడికల్‌కళాశాల ఆవరణలో నిర్మించబడింది. ఉదయంనుంచే ప్రతినిధులు సమావేశానికి రానారంభించారు.

వేదికపై ఆసీనులైనవారిలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, రాజస్థాన్ గవర్నర్ డా॥ సంపూర్ణానంద్, ఉన్నారు. పుష్పోత్తమ, రాజస్థాన్ వ్యవసాయాన్ని ప్రతిబింబించే చిత్రపటాలతోనూ, వేదిక శోభాయమానంగ అలంకృతమైంది. వేలసంఖ్యలో ప్రేక్షక జనంవచ్చారు.

సభాస్థలి ముఖద్వారాలవద్ద కీ. శే. జయనారాయణవ్యాస, రాజస్థాన్‌వీరుడు మేజర్ షైతాన్‌సింగ్ చిత్రపటాలు ఉమర్చారు

షైతాన్‌సింగ్ చైనాతో సరిహద్దు యుద్ధంలో వీరు మరణం పొందారు. మరణానంతరం పరమ వీరచక్రం బహూకరింపబడింది.

ఆహ్వానసంఘాధ్యక్షుడు పారదీప్ జోషి ప్రతినిధులకు స్వాగతంచెబుతూ, దేశం ఉత్తర సరిహద్దులు, తూర్పుసరిహద్దులు ముప్పులోనై ఉన్నవని అంటూ, ప్రమాదానికి తగ్గట్లు సన్నాహాలుచేసుకుని బలవత్తరమై ఉంటామని హామీ ఇవ్వగలమని అన్నారు.

కామరాజ్ పథకం సంగతి ప్రస్తావించి ఈ పథకంవల్ల దేశమూ, కాంగ్రెస్‌సంస్థ బలపడతాయని అన్నారు. పదహారు సంవత్సరాలు గడచినప్పటికీ, దేశం జీవనంనుంచి కాంగ్రెస్ వదలిపోయారనిదిగానే ఉన్నదని, ఈనాటికి కూడా దేశాన్ని ముందుకు తీసుకొనిపోగల ప్రత్యర్థి రాజకీయపక్షం కనిపించడంలేదని, అనేక డిమాండ్లను పైస్థాయికన్నా వెహ్రూ వ్యక్తిత్వ ప్రభావమే ఎక్కువ బలియైనదని సామాన్యమనుకుంటున్నారు. అలా అనుకోవడం సబబు అని శ్రీ జోషి చెప్పారు. సత్యమయంలో కాంగ్రెస్‌సంస్థ దాని నాయకత్వం దేశాన్ని నడుపుతూ, ప్రస్తుతం ఆవరించి ఉన్న ప్రమాదాలను తొలగించగలదని ఆయన అన్నారు.

జయనారాయణవ్యాస, చాబారక్‌సింగ్ సైనుద్దీన్ కిచర్లు, అచ్చూలాల్ పోతదారాయణరాజు సత్యవగణీ శాస్త్రి, బి. పాటిల్. దేశపాండే, శ్రీమతి ఉమా వెహ్రూ ప్రభృతి ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మృతికి విచారం తెలుపుతూ సభవారు తీర్మానం ఆమోదించారు వారివల్ల గౌరవార్థం ప్రతినిధులు ఒక నిమిషం పేపు పాటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య సమావేశ కార్యక్రమాన్ని వివరిస్తూ, కామరాజ్ పథకం అమలు ప్రజాస్వామ్యం-సోషలిజం-తూ రెండు ఎ. ఐ. సి. సి. ముఖ్యంగా దర్శించవలసిన సవరణలని అన్నారు.

కాంగ్రెస్ విధానాలని మార్చేందుకు ఈ సమావేశంలోనే సవరణలు ప్రతిపాదించాలన్న సంకల్పం విరమింపబడిందని, సంస్థలో లోపాలను తొలగించడానికి, ఉపసంఘం సూచించే సవరణలు జనవరిలో జరిగే భువనేశ్వర్ సభలో చర్చకు వస్తాయని వెల్లడించారు. ఈలోగా కాంగ్రెస్ వాదులు నిర్వర్తించాల్సిన కనీస కర్తవ్యాలను గురించి కమిటీలు సంబంధపడుతున్నవని చెబుతూ కాంగ్రెస్‌పార్టీలోకి ఇతరపక్షాల సభ్యులను చేకూర్చడానే విషయం, పార్టీ నిధులసమీకరణ, ఎన్నికలలో వరుసయాలు వీటిని ఈసారి ఎ. ఐ. సి. సి సమావేశంలో చర్చకు తీసుకుంటామని తెలియపరచారు.

కామరాజ్ పథకాన్ని గురించి శ్రీ సంజీవయ్య ఇలా అన్నారు.

క్రిందటిసారి అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశ, కామరాజ్ పథకాన్ని హార్దవ్యానాలతో ఆమోదించింది. ఆపథకాన్ని అమలు జరపడానికి చర్యలు తీసుకున్నాం. కొందరిలో తంఎతి న సందేహాలు నివృత్తి చేయడినయి. ఆ పథకానికి అనేక అవస్థయాలు వస్తున్నాయి. కాంగ్రెస్‌వారి సేవాతత్పరత రగుల్చాలన్నదే ఆ పథకపు లక్ష్యం ప్రధాని ఉద్దేశ్యం మంత్రుల మూడుఉమ్మడి రాజీనామాలతో, కాంగ్రెస్‌వారు పదవులను వదులుకుని ప్రోత్సాహాన్ని పథ, అవ్యవధగా బుజువైంది. సంస్థ కోసం కాంగ్రెస్‌వారు స్వప్రయోజనాలను త్యాగం చేయగలరని ధృవపడింది.

ప్రధానమంత్రి సోషలిజంగురించి ఇలా అన్నారు. "ఈ రెండుపక్షాలు పరస్పర విరుద్ధంకావని అన్యోన్యతలుగా సాగిపోగలవని నిరూపించాలని కాంగ్రెస్ ప్రయత్నం. సంపదను న్యాయంగా పంచడానికి, సర్వులకు కల్పించడానికి. సోషలిజాన్ని సాధించాలంటే కాంగ్రెస్ సంస్థ కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవలసి ఉంది."

"ప్రపంచంయుద్ధ ప్రమాదానికి గురికాకుండా భారతదేశం, శాంతి, తటస్థ విధానాలను పట్టుదలతో అనుసరిస్తోంది. ఆపట్టుదల మూలంగానే అణ్వస్త్రపరీక్షలరద్దమిత నిషేధం సాధ్యమైంది. త్వరలోనే నిరాయుధీకరణకూడా సాధ్యం కాగలదని ఆశ."

ప్రతినిధులు, అనధికార తీర్మానాలు ఎత్తి మాటేశానికి యిదా వేయాలని సంజీవయ్య సూచించారు. ఇందుకు శ్రీయుతులు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, మహావీరత్యాగి, మరి కొందరు అధ్యంతరం లేనిపోరు.

ఈ సమావేశాన్ని రెండు రోజులకుమించి సాగించడానికి వీలు లేదని, అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానాలూ, మొత్తం మూడు అధికార తీర్మానాలకే కాలం యాత్తు యోగించబడుతుందని, కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పారు.

నాలుగవ పంచవర్ష ప్రణాళికలాంటి సమస్యలపై ఎ. ఐ. సి. సి. అభిప్రాయాలు నినాలనీ శ్రీ మిశ్రా అన్నారు.

మొరార్జీ ప్రసంగం

"కాంగ్రెస్‌సార్టీయొక్క విమర్శ ఎక్కువగా వుంది. అందుకు దుష్ప్రచారం కొంతవరకు కారణంగావచ్చు. ఆ విమర్శను ఎదుర్కొంటూ సంస్థను పటిష్టం చేయుటకు శాయశక్తులు కృషిచేయడం కాంగ్రెసువారి విధి" అని శ్రీ మొరార్జీదేశాయి అన్నారు.

'కామరాజ పథకము, దాని అమలు' గూర్చిన కార్యవర్గ వివరణపత్రముపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ మొరార్జీదేశాయి ఇలా చెప్పారు: "పథకములో కొత్త విషయమేలేదు. పార్టీలో వివిధ ప్రముఖులు పార్టీకోసం పూర్తికాలం వినియోగించాలనే సూచన రాయపూర్ కాంగ్రెసులోనే వచ్చింది. తరువాత ఒరిస్సా మాజీముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్‌కూడా సూచించారు. అయితే, సంస్థలో ముఠాతత్వము, వర్గతత్వములాంటి అరిష్టాలుమూలముగా ఇప్పుడు ఆ సూచనను ఆచరణలో పెట్టవలసిన అవసరము ఏర్పడినది. అనర్హదాయకమైన పదవీ వ్యామోహంకూడా కొంతమందిలో ఏర్పడింది. కామరాజు సూచన అమలువలన విమర్శలన్నీ చాలావరకు ఆధారరహితములని తేలింది.

కామరాజు పథకము పార్టీలో 'వామపక్షము దక్షిణపక్షము'ల ఉనికిని గురించిన ప్రచారం ప్రధానమంత్రిని పదగొట్టుటకు కుట్రగా వర్ణించబడింది.

ఎవరైనా అవిధముగా తలిస్తే పెద్దపొరపాటు చేసినవారవుతారు. కాంగ్రెసువారే అల్లా మాట్లాడుటవలన నిర్దుష్టమైన సిద్ధాంతముగల సంస్థకు హానికలుగుతుంది. కొంతమంది వచ్చారు. మరికొంతమంది పార్టీనుండివెళ్ళారు. ఇది ఇల్లా జరుగుతూనేవుంటుంది. అయితే సిద్ధాంతమాత్రం నిలిచివుంటుంది. గ్రూపులు గురించి, వామపక్షము, దక్షిణపక్షములని మాట్లాడేవారిని నిర్దాక్షిణ్యముగా చర్యతీసుకోవాలి.

కామరాజు పథకము అమలుద్వారా సంఘంలోని పరిస్థితికి ప్రతికూలమైన తప్పులను, బలహీనతలను పార్టీ ఎట్లా సర్దుబాటు చేసుకోగలదో రుజువు అయింది. ఎన్నికల్లో ఓటమి పార్టీని బలహీనతలో వుంచవచ్చును. కాని కాంగ్రెసు బిచ్చికంగా పదవీ త్యాగము చేయాలనడము అర్థరహితము. అందువలన దేశములో గందరగోళము, అరాజకము ప్రబలుతవి. పరిపాలన సక్రమంగా నిర్వహించగలిగిన మరొక పార్టీ లేదనే విషయాన్ని గుర్తించాలి."

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కామరాజు

కార్యవర్గం వ్యవహరిస్తున్న తీరుపై అధిక్షేపణ

జైపూర్, నవంబరు 3 : ఈ మూరు కాంగ్రెసు అధ్యక్షపదవికి శ్రీ కామరాజ్ పేరును కార్యవర్గం ప్రతిపాదించిన దీరుపట్ల శ్రీ ఎస్. ఎన్. మిశ్రా (బీహార్) నేడు ఇక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో అధిక్షేపణ తెల్పారు.

ఆ పదవికి శ్రీ కామరాజు అభ్యర్థిత్వం పట్ల తమకు ఆక్షేపణలేదని చెబుతూ, ఈ సందర్భంలో ఒక నిర్ణయానికి వచ్చేనిమిత్తం కార్యవర్గం సవ్యంగాను, ప్రజాస్వామిక పద్ధతులలోనూ వ్యవహరించటంలేదని శ్రీ మిశ్రా అన్నారు శ్రీ కామరాజుపేరును శ్రీ ఆతుల్య ఘోష్ ప్రతిపాదించగా శ్రీ సంజీవరెడ్డి బలపరచారని ఆయన వాదించారు.

కార్యవర్గం అట్టి నిర్ణయమేమీ చెయ్యలేదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య విశదచేశారు. "ఈ విషయం అప్పుడు ప్రస్తావనకు వచ్చింది. శ్రీ కామరాజు ఈ మారు అధ్యక్షులుకావాలన్న అభిప్రాయం కార్యవర్గంలో స్పష్టంగా వ్యక్తమైంది." అని కూడా ఆయన చెప్పారు.

ఆమీదట శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్యవర్గ సమావేశంలో శ్రీ ఆతుల్యఘోష్ ఈ విషయం ప్రస్తావించాలని, అయితే ఒక నిర్ణయానికి రావటం జరిగిందనటం పొరపాటనీ చెప్పారు. అది కార్యవర్గసభ్యుల సూచన మాత్రమేనని, మామూలుగానే ఎన్నిక జరుగుతుందనీ కూడా ఆయన తెల్పారు.

పంజాబ్ కాంగ్రెస్‌నుండి అసంతృప్తివర్గం నిష్క్రమణ

కైరాన్‌పట్ల నెహ్రూ 'పక్షపాత' వైఖరిపట్ల నిరసనగా రాజీనామాలు

న్యూఢిల్లీ, నవంబరు 2 పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ పట్ల 'ప్రధాని అనుసరిస్తున్న పక్షపాతధోరణి'కి నిరసనగా కొద్దిరోజులక్రిందట కాంగ్రెసు సభ్యత్వాలకు రాజీనామాయిచ్చి తమంతా వైదొలగటానికి పంజాబ్ కాంగ్రెసు ప్రత్యర్థులు నిర్ణయించటం సమావేశమై నిశ్చయించారు.

సమావేశానంతరం వెలువడిన ప్రకటనలు ప్రత్యర్థి నాయకుడు శ్రీ కన్వల్‌లాల్ శర్మ కాంగ్రెసునుండి తనను వెళ్లగొట్టినందుకు కాంగ్రెసు అధిష్టాన వర్గానికి చేసుకున్న అప్పీలును శ్రీరాం పియారా ఎం. ఎల్. ఏ ఉపసంహరించుకుంటారని వెల్లడిచేశారు.

క్రమశిక్షణా చర్య ఎందుకు తీసుకోవరాదో వివరణనీ చెప్పకోవలసిందిగా కాంగ్రెసు శాసనపక్షం యిచ్చిన షాకాజీటీకు జవాబు వ్రాయవలదని సమావేశం శ్రీ వీరేంద్ర ఎం. ఎల్. సి, శ్రీ పియారిసింగ్ ఎం. ఎల్. ఏ, శ్రీ కన్వర్‌లాల్ శర్మలకు ఆదేశమిచ్చింది.

కామరాజ్ పథకం క్రింద ఏర్పాటు చేయబడిన కాంగ్రెసు అధిష్టానవర్గం తాలుకు ముగ్గురుసభ్యుల దర్యాప్తు సంఘం తమ కాంగ్రెసు అధ్యక్షునికి సమర్పించుకున్న ఫార్మీషీటులో శ్రీ కైరాన్‌పై చేసినఆరోపణలను గూర్చి పరిశీలించాలని పంజాబ్ శాసన సభలోని 19 మంది కాంగ్రెసు ప్రత్యర్థి నాయకులు నేడు కోరారు.

సమావేశానంతరం వారొకసమష్టి ప్రకటన చేశారు. అందులోవారు తరువాదాన్ని వినకుండా తీర్పునివ్వటం ప్రధానికి తగదని తెల్పారు. ప్రధాని శ్రీ కైరాన్ పట్ల పక్షపాత బుద్ధితో వ్యవహరిస్తున్నట్టు వారు ఆరోపించారు.

ప్రకటనపై మాజీ పంజాబ్‌మంత్రి శ్రీ జ్ఞానసింగార దేవాలా, మాజీసభాపతి శ్రీ గురుదయాల్‌సింగ్ ధిల్లాన్, శ్రీ కన్వర్‌లాల్ ప్రభృతులు సంతకాలు చేశారు.

కైరాన్ హెచ్చరిక

తమపై దుష్ప్రచారం జరుపుతున్న రాజకీయ ప్రత్యర్థులకు తగినట్టు బుద్ధి చెప్పగలమని సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నిన్నరాత్రి సుల్తాన్‌పూర్‌లోధీలో ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

గురునానక్ జయంతి సందర్భంలో ప్రతిపక్ష నాయకులు ప్రజలలో చీలికలు, అసంతృప్తిని తేవటానికి ప్రయత్నించటం విచారకరమని వారన్నారు. ప్రజలు వారికి దూరంగా ఉండాలని శ్రీ కైరాన్ హెచ్చరించారు. ప్రతిపక్షనాయకులు శ్రీనెహ్రూపై తమపై అనుచితమైన వ్యక్తిగత విమర్శలుసాగిస్తున్నారని వారు చెప్పారు.

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండార్‌నాయకే మొన్న మాస్కోనుంచి స్వదేశానికి తిరిగి వెడుతూ న్యూఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో ఒక గంటసేపు ఆగారు. భారత విదేశాంగ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తదితర ప్రముఖ అధికారులు శ్రీమతి సిరిమావోకు స్వాగతమిచ్చారు.

వరదప్రాంతాల్లో రెండవ పంటకు నీరు

ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. హామీ : రెమిషన్ ఇవ్వదలచినట్లుకూడా వెల్లడి

(స్వకీయ విలేఖరి) ఏలూరు, నవంబర్ 3:

ఇటీవల వరదలవల్ల పైర్లన్నీ పూర్తిగా నష్టపడినభూములన్నింటిలో రెండవపైరు పెట్టుకోవడానికి సౌకర్యం కల్పించబడుతుందని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిడదవోలులో రైతుల నుద్దేశించి మాట్లాడుతూ చెప్పారు.

లేనందున వరదనీటితో నునిశాల ప్రాంతాలలోని పైర్లు మునిగిపోతున్నాయని రైతులు మంత్రికి విన్నవించుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఈవెల మూడవ వారములో అధికారుల, శాసనసభ్యుల, రైతుల సమావేశము జరుగుతుందనీ, అప్పుడు గోదావరి డెల్టాలో రెండవ పంటకు నీటిని వదిలే విషయము పరిశీలించబడుతుందని, లోకాల్ జేషన్ ఖరారు చేయబడుతుందనీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

హైదరాబాదు, నవంబరు 2: నీరా దుకాణాలద్వారా ఈ సంవత్సరం 2 కోట్లు ఆదాయం రావచ్చని ఎక్సయిజు, మద్యనిషేధరాజ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు చెప్పారు. ఇందులో ఒక కోటి దుకాణాలవేలం ద్వారాను మరొక కోటి చెట్లనున్నద్వారా వస్తుందని అన్నారు.

నల్లజర్లలో రైతులతరఫున శ్రీ అల్లూరి కృష్ణారావు చేసిన విజ్ఞప్తికి సమాధానమిస్తూ ఎర్రకాల్వలో వరదల నరికట్టేందు కుద్దేశించిన 9 మైనర్ ఇరిగేషన్ పథకాలు ప్రభుత్వానికి పంపబడినవని, పథ్యమైతే వీటన్నిటి అమలు చేబట్టబడవుతుందనీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి చెప్పారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో వరదలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించే నిమిత్తము మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

"ఉప్పేరేరును, దెల్లా జిల్లాలలోని ఇతర మురుగు కాల్వలను తీతుచేసేందుకుగాను 9 డ్రెడ్జర్లకు రాష్ట్రప్రభుత్వము ఆర్డరిచ్చింది. ఇప్పటికు ఒక్కడ్రెడ్జర్‌మాత్రమే వచ్చింది. కనీసము 4 లేక 5 డ్రెడ్జర్లయిన అందివుంటే, మురుగు కాల్వలలో నీటినుట్టు ముకనీము రెండు అడుగులైనా తగ్గివుండేట్లు రెండు మూడేండ్లలో చేయగల్గేవాడిని. ఈ జిల్లాలవారికి వరదల బెడదనుండి బాధపడకుండా నివారణ కల్పించగల్గివుండేవాడిని. మురుగు కాల్వల మరమ్మతు పనిని కంట్రాక్టర్లకు యివ్వడంపై నాకు నమ్మకము లేదు. ఎందుకంటే అలాచేయడంలో డబ్బువ్యర్థమే అవుతుంది." అభిమంత్రి శ్రీ ఏ. పి సుబ్బారెడ్డి అన్నారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపిరాజు ఉపాధ్యక్షుడు శ్రీ జి. రంగరాజు, సర్పంచ్ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. విజయవరప్రసాదరాజు, కలెక్టరు శ్రీ జి. ఆర్. నాయర్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం; వి. రెడ్డి, శ్రీయుతులు ఎస్. సూర్యనారాయణ. ఆర్. ఏసుపాదం, ఎ. సర్వేశ్వరరావు. ఎం. మోహనరావు, అల్లూరి కృష్ణారావు మరియు వి. విమలాదేవిగార్లు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి తరువాత నందమూరుమీదుగా నిడుదవోలుకు వెళ్లారు. నందమూరులో ఖమ్మంజిల్లా సర్పంచ్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంకటరావు, నందమూరు, తదితర గ్రామాలకు చెందిన వేలకొలది వరిపైరు పూర్తిగా ఇటీవల వరదల్లో నాశనమయినదని మంత్రికి విన్నవించారు.

నందమూరు లక్విడేట్ తగినంత పెద్దగా

సైగాన్ విప్లవం ఫలించిన తీరు

సైనికప్రభుత్వం స్థిరత్వాన్ని సాధించగలగడంపై అభిజ్ఞుల అనుమానం

సింగపూర్, నవంబరు 3:

సైగాన్‌లో సేనానుల విప్లవసంఘం పరిపాలనాధికారాన్ని చేబట్టటంవల్ల వియత్నామ్ సమస్యలు పరిష్కార మవుతాయని భావించే వీల్లేదని యిక్కడి రాజకీయ పరిశీలకులు సూచించారు.

వియత్‌కాంగ్‌ను ప్రతిఘటిస్తేవున్న సైనిక సహాయాన్ని రద్దుచేయాలని అమెరికా నిర్ణయించిన తరువాత అక్టోబర్ 31 న సైగాన్ నుంచి ప్రత్యేక సైనికదళాలు ఉపసంహరించబడ్డాయి. ఇటీవిమ్మట ఈ విప్లవం చెలరేగింది. అసలు ఆగిమ్మలోనే తిరుగుబాటు జరపాలని ఆలోచన జరిగింది. అయితే ఈ ప్రత్యేక దళాలు అప్పటికి ఇంకా సైగాన్‌లోనేవున్నందువల్ల వారిప్రయత్నం ఫలించలేదు.

పాశ్చాత్య అనుకూలురు, కమ్యూనిస్టు వ్యతిరేకులుఅయిన సేనానులతో ఈ విప్లవ సంఘం ఏర్పాటు చేయబడ్డది. జెమ్ ప్రభుత్వం ఈ సేనానులను విశ్వసించలేక స్థావరాలను పదవులను తరచు మార్చుచేస్తూ వచ్చినందువల్ల సాయుధబలాలలో అనేకమంది శత్రువులు బయలుదేరడానికి అవకాశం ఏర్పడ్డది.

తిరుగుబాటు జయప్రదమైనదంటే ప్రత్యేకదళాల ఉపసంహరణ ప్రధానకారణంగాని, సాయుధబలాలకు జెమ్‌పట్ల బాగా విశ్వాసం తేజజోపటంకాదు.

జెమ్, నూరు మృతి యింకా ధృవపడవలసి వుంది.

ఇదిలావుండగా దక్షిణవియత్నాం ఉపాధ్యక్షుడు శ్రీ నూయెన్‌వోక్‌తో అధ్యక్షులతో పాలన ఏర్పడవచ్చునని వాషింగ్టన్ వార్తలు సూచిస్తున్నాయి. శ్రీ లో బౌద్ధుడు. బౌద్ధులకు వ్యతిరేకంగా జెమ్ ప్రభుత్వం సాగించిన దుశ్చర్యలను ఈయన ప్రతిఘటించినట్లు చెప్పబడుతున్నది.

అనలే ప్రమాదభరితంగావున్న దక్షిణ వియత్నాం పరిస్థితిని ఈ తిరుగుబాటు మరింత జటిలంచేసింది. రాష్ట్రీయ నాయకుల భక్తిప్రపత్తుల సమస్యలను రోజురోజుకు పెచ్చుతున్న వియత్‌కాంగ్ గెరిల్లాల కార్యకలాపాలను ఎదుర్కొనవలసి వుంటుంది. విభజిత ప్రజలలో విభిన్న ప్రయోజనాలు పాదుకొనిన దేశంలో దక్షిణకొరియా పరిస్థితి నృష్టింపబడ్డట్లు కనిపిస్తుంది.

అమెరికా యోచన

వాషింగ్టన్, నవంబర్ 3 : వియత్నాం నూతన ప్రభుత్వాన్ని గుర్తించే విషయమై చర్చలకుగాను అధ్యక్షుడు కెనెడీ ఆయన సలహాదారులు నేటిక్కడ సమావేశమైనారు. కమ్యూనిస్టు అనుకూలురైన వియత్‌కాంగ్ గెరిల్లాలపై యుద్ధం కొనసాగించటంపై గూడా వీరు సంప్రదించినట్లు జరిపారు.

అధ్యక్షుడు నోదీన్‌జెమ్, ఆయన సోదరుడు నోదీన్‌నూల మరణవార్త ధృవపడ్డట్లు ఇక్కడికి ఇంకా వర్తమానం రాలేదు. ఈ వార్తలు నిజమై వుండవచ్చునని అధికారవర్గాలవారు పేర్కొన్నారు.

సైగాన్ నూతన ప్రభుత్వానికి పరిగణన తెలిపేముందు, అది ఎవరెవరితో ఏర్పాటైందీ తెలుసుకోవాలని అమెరికా ప్రభుత్వం వేచి వున్నది.

నూతనప్రభుత్వ నాయకుల నామధేయాలను సైగాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయము వాషింగ్టన్‌కు యింతవరకు పంపనందువల్ల పరిగణన విషయమై అధ్యక్షుడు, ఆయన సలహాదారులు యింకా ఒక నిర్ణయానికి రాలేకపోయారు.

ఇజ్వెస్టియా విమర్శ

మాస్కో, నవంబరు 2: దక్షిణ వియత్నాంలో "కొత్త అమెరికన్ కీలుబొమ్మలు" అధికారంలోకి వచ్చినట్లు పోనియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్టియా పేర్కొన్నది. "పాతకీలుబొమ్మలు" తమ అమెరికన్ యజమానులను తృప్తిపరచడానికి పాయింటాగ్రాజలదృష్టిలో రాజీపడటంవల్ల వారిస్థానే యీ కొత్తకీలుబొమ్మలు వచ్చాయని యీ పత్రిక వ్రాసింది.

ఉత్తర వియత్నాం ఆరోపణ

హాంగ్‌కాంగ్ నవం 3: దక్షిణ వియత్నాం సైన్యంపై తమ అనుయాయీని పటిష్టం చేసుకోవటంకోసం అమెరికా దక్షిణ వియత్నాంలో యీ తిరుగుబాటు జేపడియించిందని ఉత్తర వియత్నాం రేడియో "వియత్నాం వాణి" ఆరోపించినట్లు నమైనా వార్తా సంస్థ ప్రకటించింది.

అధ్యక్షుడు నోదీన్‌జెమ్ పదభ్రష్టునిచేసి, దక్షిణ వియత్నాం సైనిక యంత్రాంగం అమెయాయీని పటిష్టం చేసుకునే నిమిత్తం 'అమెరికా సామ్రాజ్యవాదులు' యీ తిరుగుబాటు జేపడియించారని ఉత్తర వియత్నాం రేడియో తెలిపింది.

రాయబారి రాజీనామా

లండన్, నవంబర్ 3 : లండన్‌లోని దక్షిణ వియత్నాం రాయబారి నోదిన్ లూయెన్ తమ పదవికి రాజీనామా యిచ్చినట్లు ఇక్కడి దక్షిణవియత్నాం రాయబార కార్యాలయం రాత్రి, అధికారికంగా ఒక ప్రకటనచేసింది. శ్రీ లూయెన్, జెం సోదరులలో ఒకడు.

శ్రీ లూయెన్, యింకా బెల్జియం, వెదర్ లాండ్స్, ఆస్ట్రియా దేశాలలో సైగాన్ మంత్రిగావున్న పదవులకుగూడా రాజీనామా చేశారు.

కొత్త వియత్నాంప్రభుత్వం, తన సోదరు డైన జెమ్, నూరను హత్యచేసి, ఆత్మహత్య యనామార్చి చెప్పతున్నదని ఆయన ఆరోపించారు.

అధ్యక్షభవనంవద్ద పోరాటం: 400 మంది మృతి

సైగాన్, నవంబర్ 3 : గత రాత్రి మూడుగంటలసేపు బాంబులవర్షం కురిపించినట్లుగా వియత్నాం అధ్యక్షభవనాన్ని పట్టుకున్నవారు జరిపిన యుద్ధంలో 400 మంది మరణించివుండవచ్చునని అధికారవర్గాలవారు నేడొక ప్రకటనచేశారు.

కామరాజు పథకంవల్ల కాంగ్రెసుకు నూత్న ఉత్తేజం

కార్యవర్గం అభిప్రాయం: పథకం అమలుకు సంబంధించిన ముసాయిదా పత్రంపై చర్చ

జయపూర్, నవంబరు 2:

కామరాజు పథకం "కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవనం చేసేందుకు ఒక నూతన సంధానం సూచించిం"దని, "ఇప్పుడు కాంగ్రెసు సందేశాన్ని వ్యాప్తిలోకి తెచ్చేందుకు, పార్టికి వీలైనంత ఎక్కువగా ప్రజల అండ సమకూర్చేందుకు శీఘ్రంగా తగు చర్యలు తీసుకోవా"లని కాంగ్రెసు కార్యవర్గం పేర్కొన్నది.

కామరాజపథకం లక్ష్యాలను సాధించడానికి తీసుకునే చర్య లేమిటో వివరిస్తూ వివిధ మార్గాలను అనుసరించవద్దని ఈ పత్రం కాంగ్రెసువాదులకు విజ్ఞప్తిచేసింది. ముఠాతత్వాన్ని, వర్గతత్వాన్ని సకాలంలో సర్దాక్షిణ్యంగా అణిచివెయ్యాలని కూడా ఇది సూచించింది.

కార్యవర్గం నేడు రెండు లక్షలు సమావేశమై నాలుగు గంటలకుపైగా సమాలోచనలు కొనసాగించింది. అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించిన ఒక తీర్మానం ఇంతకుముందుసే విడుదలైంది. కామరాజ పథకంపైన, "ప్రజాస్వామ్యం, సామ్యవాదం" అన్న విషయమై ఆయారియిన ముసాయిదా పత్రంపైన చర్చ జరిపిన అవతరణం అఖిల భారత కాంగ్రెసుసంఘం దీనిని పరిశీలిస్తుంది.

కామరాజు పథకం ప్రభావాన్నిగూర్చి ఈ దశలో తీర్పు చెప్పటం అనుచితమని కార్యవర్గం భావించింది.

ఈ పథకంక్రింద శ్రీ నెహ్రూ సూచనపై పన్నెండుమంది సీనియర్ కాంగ్రెసు నాయకులు పదవులనుంచి తప్పుకోవటంవల్ల "పార్టిలో నూతనోత్తేజం కలుగుతుంది"నీ కూడా కార్యవర్గం అభిప్ర

ఆకాశవాణి దశమ వార్షిక సంగీత సమ్మేళనం

రాష్ట్రపతి ప్రారంభోత్సవం: పోటీలలో గెలిచినవారికి బహుమతుల ప్రధానం

న్యూఢిల్లీ, నవంబర్ 2: ఆకాశవాణి దశమ వార్షిక సంగీత సమ్మేళనానికి రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ నేడు ప్రారంభోత్సవం జరిపారు. ఆకాశవాణి జరిపిన గాత్ర, వాద్య సంగీత పోటీలో గెలిచినవారికి రాష్ట్రపతి బహుమతులు పంచిపెట్టారు. ఈ సందర్భంలోనే వారు శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి పాడిన వెంకటేశ్వర సుప్రభాతం గ్రామఫోను రికార్డును విడుదలచేశారు. ఈ రికార్డుపై వచ్చే రాయల్టీ తిరుపతిదేవస్థానంవారు నడుపుతున్న వేదపాఠశాల నిధికి చేరుతుంది.

ఈ సందర్భంలో మాట్లాడుతూ రాష్ట్రపతి ఆకాశవాణి ఉద్యమ కార్యక్రమాలలో భజనగీతాలను ప్రచారంచేయటాన్ని మెచ్చుకున్నారు. భజనగీతాలు శ్రోతలకు ఆనందాన్ని కల్గిస్తాయని, వారిలో క్రమశిక్షణను తీసుకువస్తాయని వారన్నారు.

బహుమతులు పొందినవారిలో ఒక అంగవైకల్యుడుకూడా ఉన్నాడు. రాష్ట్రపతి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమతి సుబ్బులక్ష్మి కంఠ మాధుర్యానికికూడా వారు జోహార్లర్పించారు.

షెహనాయ్ పోటీలో కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ అనంతలాల్, వారి బృందం షెహనాయ్ వాయించారు. శ్రీమతి సుబ్బులక్ష్మి 'వందన' గీతాన్ని పాడారు.

ప్రారంభంలో సమాచార, ప్రసారశాఖల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా రాష్ట్రపతిని ఆహ్వానించారు. అత్యవసరపరిస్థితి అకాశవాణి నిర్వహిస్తున్న పాత్రను వారు వ్రస్తుతించారు.

ఆకాశవాణి డైరెక్టర్-జనరల్ శ్రీ బి. వి. భట్ మాట్లాడుతూ ఈ ఏడాది సంగీత సమ్మేళనం 31 సమావేశాలుగా జరుగుతుందని 89 మంది ప్రముఖ సంగీత కళాకారులు పాల్గొంటారని తెల్పారు. వారిలో వండిట్ ఓంకార్‌నాథ్ ఠాకూర్, శ్రీ అరియకుడి రామానుజ అయ్యంగార్ ఉంటారని, 88 వక్కాయిదగ్గళ్ళు పాల్గొంటారని వారు తెల్పారు. 'సంగీత సమర్పణలో కొత్త రీతులు' అనే అంశంపై ఒక సమ్మేళనం జరుగుతుందని, అందులో 14 ప్రముఖ సంగీత శాస్త్రజ్ఞులు పాల్గొంటారని వారు వెల్లడిచేశారు.

ఈ ఏడాది జరిగిన పోటీలో 910 మంది పాల్గొన్నారని అందులో 24 మందికి బహుమతులు లభించాయని వారు తెల్పారు.

బహుమతి గృహీతలు

ఈ క్రిందివారికి బహుమతులు లభించాయి.

హిందూస్థానీ సంగీతం:

శాస్త్రీయసంగీతం (గాత్రం): మొదటి బహుమతి—కుమారి ప్రభాతి ముఖర్జీ (కలకత్తా), రెండవ బహుమతి—కుమారి జయశ్రీ నారాయణ్ పట్వార్ (బొంబాయి), శ్రీ రాజశేఖర్ ఎం. మన్సూర్ (ధార్వార్.)

లలిత శాస్త్రీయసంగీతం: మొ.బ—కుమారి అలాబియాయ (పూనా), రెం. బ: కుమారి ఉత్తరమోహన్ (కలకత్తా.)

లలితగాత్ర సంగీతం: మొ. బ—కుమారి ప్రభాతిముఖర్జీ (కలకత్తా), రెం. బ—కుమారి ఎన్. రాజేశ్వరి అయ్యర్ (ఢిల్లీ.)

వాద్యసంగీతం (సితార్): మొదటి బహుమతి ఎవరికీ లభించలేదు. రెం. బ—శ్రీ కె. ఫయా గోస్వామి (కలకత్తా.)

తబలా: మొ. బ—శ్రీ సదానంద్ డి. గైంధల్లి (బొంబాయి). రెం. బ—శ్రీ సుబీర్ భట్టాచార్య (కలకత్తా) వ్రక్కవాద్యం: ప్రత్యేక బహుమతి—శ్రీ అసుతోష్ బెనర్జీ (కలకత్తా.)

మృదంగం (జానపద సంగీతం): రెం.బ—శ్రీ శశికాంత్ త్రివేది, బృందం (రాజకోట)

కర్నాటక సంగీతం

శాస్త్రీయగాత్ర సంగీతం: మొ.బ—కుమారి ఎం. ఆర్. విజయ (కలకత్తా), రెం.బ కుమారి బి. కె. రాజేశ్వరి (తిరుచినాపల్లి), శ్రీ ఎన్. రామచంద్రన్ పిళ్లై (త్రివేంద్రం) లలిత శాస్త్రీయ సంగీతం:—మొ. బ—కుమారి పి. సరోజ (మద్రాసు), రెం. బ—కుమారి వి. శ్రీదేవి (మద్రాసు) గాత్ర సంగీతం:— రెం. బ—శ్రీ ఆర్. ఎస్. త్యాగరాజన్ (బెంగుళూరు) లలితగాత్ర సంగీతం:—రెం. బ—కుమారి పావనాథం పి. ఎస్. విజయలక్ష్మి (తిరుచినాపల్లి).

వాద్యసంగీతం (ఫిడేలు).—మొ. బ— శ్రీ ఎర్. సుబ్రమణ్యం (మద్రాసు)

వీణ:—మొ. బ—ఆర్. మీనాక్షి (తిరుచినాపల్లి) మృదంగం:—మొ.బ—ఆర్. మణి (మద్రాసు), రెం. బ—శ్రీ ముళ్ళపూడి శ్రీ రామమూర్తి (విజయవాడ). మృదంగం (రాగాలను బట్టి):—రెం. బ—శ్రీ పి. ఆర్. ప్రేమ, బృందం (మద్రాసు)

* వర్గ ప్రకటనలు *

అమ్మకము

మాన్చెస్టర్ అన్నిరకాల ఆటోమొబైల్ రబ్బర్ సామానులు సరసమైన ధరలకు అభించును. వివరములకు: ఎం. జీవాజీ & కంపెనీ, 19, ఆర్మీ రోడ్, మౌంట్ రోడ్, మద్రాసు-2.

కావలెను

ముంబాయిలోనున్న ఫార్మక్యూటికల్ సంస్థకు స్థానిక కెమిస్టులు, డాక్టర్లవద్ద పలుకుబడిగల మెడికల్ రెప్రజెంటేటివ్‌లు కావలెను. వ్రాయండి: బాక్స్ నెం. 2038, మద్రాసు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ — చిట్ టెండరు నోటీసు

విశాఖపట్టణం, మహారాణిపేట పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు యింజనీరువారిచే వారి కార్యాలయములో ది 30-11-63 సాయంకాలము గం॥ 3ం వరకు, రెంటల్ హౌసింగ్ స్కీము, విశాఖపట్నంలోని యీ దిగువ నుదహరించిన పనికి సీలుచేసిన టెండర్లు తీసుకొనబడును.

పనియొక్క పేరు	టెండరు డిపాజిట్టు	అగ్రిమెంటు ఫారము	పనిచేయుటకు విధించిన కాలము	టెండరు ఫారము ఖరీదు అమ్మకపు పన్నుతో సహా
1. 10 జూనియర్ గెజెటెడ్ ఆఫీసర్లు భవనముల కట్టుట	రు. 2880/-	లమసకు	తొమ్మిది నెలలు	రు. 8-16

టెండరు ఫారములు ఖరీదును ఎగ్జిక్యూటివ్ యింజనీరు, విశాఖపట్నం, డివిజనువారి ఆఫీసులో వ్రత్యక్షముగానగాని, లేక మనీయార్డరుద్వారాగాని కట్టి ఆ రసీదును దరఖాస్తు ఫారములో జతపర్చి పంపవలెను.

II. టెండరు ఫారములు విశాఖపట్టణం డివిజను ఆఫీసులో అమ్మబడగలవు } 23-11-63 నుండి 29-11-63 వరకు గం. 10-30—5-00 ల మధ్యను కార్యాలయము పనిచేయు రోజులలో.

III. విశాఖపట్టణం సూపరింటెండింగు యింజనీరువారిచే వారి కార్యాలయములో ది 30-11-63 మ॥ గం. 4-00 లకు టెండర్లు తెరువబడును.

(సం) యమ్. ఎ. ఖాదిర్,
సూపరింటెండింగు యింజనీరు, వాల్తేరు సర్కిలు.

పెద్దపసపుల పంచాయితీ - టెండరు నోటీసు

ఈ దిగువతనిచ పనులకు కడపబిల్లా, జమ్మలమడుగుల లూకా, పెద్దపసపుల పంచాయితీ ప్రెసిడెంటుగారికి 17-11-63 తేదీ సా॥ 4 గంటలలోగా టెండరు డిపాజిటు చెల్లించిన సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములు, కండిషనులు ఆఫీసుపనిచేయుకాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

క్ర. సం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిట్టు
1.	వి. చెన్నారెడ్డి ఇంటినుండి చౌదరి వెంగన్న యింటివరకు బండలపరుపు వేయుట	రు. 1,900/-	రు. 95-00
2.	గంగన్న యింటినుండి పుల్లన్న యింటివరకు బండలపరుపు వేయుట	1,000/-	50-00
3.	పి. వెంకటరెడ్డి యింటినుండి, టి. తిరుపేలురెడ్డి ఇంటివరకు బండల పరుపు వేయుట ...	1,500/-	75-00
4.	డి. దుగ్గన్న యింటినుండి, ఇ. పుల్లారెడ్డి యింటివరకు బండల పరుపు వేయుట ...	2,000/-	100-00
5.	8-వ వార్డు బజారిపేటలో వీధులకు బండలపరుపు వేయుట	1,100/-	55-00
6.	పెద్దపసపుల గుంతను పూడ్చుటకు మట్టిపనిచేయుట	450/-	22-50

పంచాయితీ ఛైర్మన్, పెద్దపసపుల. } (సం) కే. వెంకటసుబ్బారెడ్డి, ప్రెసిడెంటు.

రాజధాని వార్తలు

ఆంధ్రలో కాఫీసాగు

సాంఘిక సంక్షేమమంత్రి సంతృప్తి

హైదరాబాదు, నవంబరు 2: విశాఖపట్నం జిల్లాలో ఏజన్సీ ప్రాంతాలలో రాష్ట్రప్రభుత్వము తలపెట్టిన కాఫీతోటల పెంపకము ప్రోత్సాహకరముగా సాగుతున్నదని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ మేకా రంగయ్యప్పారావు నేడు తమ సంతృప్తిని వెల్లడించారు.

ఇటీవల మంత్రి అరకు, పాడేరు ఏజన్సీ సమితి ప్రాంతాలను సందర్శించారు. ఈ ప్రాంతములో ప్రస్తుతము 450 యకరాలలో కాఫీతోటలు పెంపకమవుతున్నాయని, మూడవ పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు మొత్తము వెయ్యి యకరాలు కాఫీతోటల క్రిందకు తెస్తామని మంత్రి వెల్లడించారు. ఈ తోటల పెంపకమువల్ల అక్కడ నివసిస్తున్న కొండజాతుల వారికి పని అభ్యసనమౌతున్నదనీ, ఈ తోటల్లో పనిచేసేవారికి రోజుకు ఒక్కొక్కరికి రెండు రూపాయలు కూలీ అభిస్తున్నదని కూడా శ్రీ అప్పారావు అన్నారు.

నిజామాబాద్

కాంగ్రెస్ మహిళల రాజకీయమహాసభ

హైదరాబాద్, నవంబర్ 1: నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళల రాజకీయమహాసభ అక్టోబరు 30 న ఇక్కడ జరిగింది. ఉదయం సతాకోత్సవము, శ్రీమతి టి. శాంతాబాయి అధ్యక్షతను విషయ నిర్ణయన సమావేశము జరిగాయి.

ఆహ్వానసంఘం అధ్యక్షురాలు శ్రీమతి కమలా కృష్ణారెడ్డి స్వాగతవచనము చదివారు. ఆరోగ్యశాఖమంత్రి శ్రీ శివరామ్రసాద్, జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ సి. హెచ్. హనుమంతరెడ్డి, శ్రీమతులు శాంతాబాయి, ఖదజా ఆలఖాన్, మారి, శ్రీదేవి, మాణిక్యమ్మ, జయలక్ష్మి, ఉపన్యసించారు.

సమావేశమును ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభించారు. ధర్మాదాయాల మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి అధ్యక్షత వహించారు. మహిళలకు సంబంధించిన సమస్యలుగూర్చి ఆరు తీర్మానాలు చేశారు.

జిల్లాకాంగ్రెసు మహిళావిభాగము ముఖ్యమంత్రికి భారతమాత షాలును, శ్రీమతి సదాలక్ష్మికి రు 1001 లు బహూకరించారు. శ్రీమతి సదాలక్ష్మి ఆ మొత్తమును పి. సి. పి. మహిళావిభాగము కన్వీనరు శ్రీమతి శాంతాబాయికి అందజేసి మహిళా విభాగమునకు వినియోగించవలసిందిగా కోరారు.

రాష్ట్ర అడవుల సలహామండలి

హైదరాబాదు, నవంబరు 1: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈక్రిందివారిని రాష్ట్ర అడవుల సంప్రదింపుసంఘంలో అనధికార సభ్యులుగా నియమించారు:

శ్రీ యల్. లక్ష్మణదాసు, శ్రీకాకుళము; శ్రీ బోడి మల్లికార్జున, తూర్పు గోదావరి; ఆర్. అచ్చాపాత్రుడు, విశాఖపట్నం; వి. వి. కృష్ణంరాజు, తూర్పు గోదావరి; అల్లు దేవాన్తం, విశాఖపట్నం; డి. పాండురంగారెడ్డి, కర్నూలు; కె. వెంకటేశ్వర్లు, గుంటూరు; పూల సుబ్బయ్య కర్నూలు; లంబూరా బాలకృష్ణయ్య, చిత్తూరు; సి. మాధవరెడ్డి, అదిలాబాద్; జి. వి. పీతాంబరరావు, అదిలాబాద్; వి. వెంకట్రామరెడ్డి, నిజామాబాద్; శ్రీమతి ఎస్. యల్. దేవి, మెదక్; యం. కృష్ణయ్య, వరంగల్లు; డి. వెంకయ్య, ఖమ్మం; శ్రీ టి. భాస్కరరావు వర్తకప్రతినిధి (హైదరాబాద్); కలపవర్తకుల సంఘం రాజమండ్రి అధ్యక్షుడు.

ఈ క్రిందివారిని ప్రభుత్వము అడవుల వినియోగ సలహాసంఘంలో అనధికార సభ్యులుగా నియమించారు:

శ్రీ అల్లూరి బాపినీడు, శ్రీ నరసారెడ్డి (అదిలాబాద్) శ్రీ టి. హయగ్రీవాచారి (వరంగల్లు) శ్రీ ఇ. అయ్యవుల్రెడ్డి (కర్నూలు)

అఖిలభారత సీరత్ మహాసభ

హైదరాబాద్, నవంబరు 2: ఆంధ్రప్రదేశ్ జమ్మెతుల్ ఉలేమా డిసెంబరులో అఖిలభారత సీరత్ మహాసభను నిర్వహించాలని నిశ్చయించారు. ఈ సందర్భమున శ్రీ ఉస్మాన్ ఆలిఖాన్ అధ్యక్షతను ఆహ్వానసంఘం ఏర్పడింది.

రవిన్యూ మంత్రి పర్యటన రద్దు

హైదరాబాద్, నవంబర్ 2: అనివార్య కారణాలవల్ల రవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి కరువు ప్రాంతాలలో పర్యటన కార్యక్రమమును రద్దు చేసుకోవలసివచ్చింది. అందువలన గుంటూరు, శ్రీకాకుళము, విశాఖపట్నంజిల్లాల్లో వారి కార్యక్రమం రద్దు అయింది.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, అక్టోబరు 31: ఈ క్రింది మునిసిపల్ కమిషనర్లు వారి పేరుకు ఎదురుగా ఇచ్చిన తేదీలలో ఉద్యోగము నుండి రిటైరు అవుతారు.

శ్రీ ఎస్. రామమూర్తి, మునిసిపల్ కమిషనర్ అదోని (2—6—64) శ్రీ కె. రామకృష్ణయ్యచౌదరి, కాకినాడ (30—6—64) శ్రీ రామం. వెంకట కృష్ణారెడ్డి, వాల్యుయేషన్ ఆఫీసరు, పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు (14—7—64). శ్రీ కె. శామ్యుయల్ వాల్యుయేషన్ ఆఫీసరు, మునిసిపలు కార్పొరేషన్, హైదరాబాద్ (13—11—64) శ్రీ మీర్జా అన్వర్‌బేగ్, మచిలీపట్నం (4—11—63)

మద్రాసు వార్తలు

విద్యుత్ అఘాతంవల్ల కార్మికుని మృతి

మద్రాస్, నవంబరు 1: తిరువత్తియూరులో కె. సి. పి. లిమిటెడ్ ఫ్యాక్టరీకి చెందిన కార్మికు లొకరు విద్యుత్ ఆఘాతం వల్ల చనిపోయారు. మరో ఇద్దరు గాయపడ్డారు. నలని (35), గణేశన్ అనే వారు ఒక ఇనుప కడ్డీని చేరుస్తూ ఉండగా విద్యుత్తుతో సంబంధము ఏర్పడి వెంటనే నలని చనిపోయాడు. వారి ని రక్షించడానికి వెళ్లిన మరొక కార్మికుడు శ్రీ బలరాం స్వల్పంగా గాయపడ్డాడు. గణేశన్‌ను చికిత్స నిమిత్తము జనరల్ ఆస్పత్రిలో చేర్చారు.

డాక్టర్ అంబేద్కర్‌కు విగ్రహం

మద్రాస్, నవంబర 1: కార్పరేషన్ స్ట్రీడియంకు ఎదురుగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహమును ప్రతిష్ఠించదలవారు. అనుమతి కోసము మేయరు ప్రభుత్వానికి వ్రాశారు.

శ్రీలంక భారతీయ సంతతి సమస్య

ఢిల్లీ రమన్ని సిరిమావోకు నెహ్రూ ఆహ్వానం

కొలంబో నవంబరు 1: శ్రీ లంకలోని భారతీయ సంతతి సమస్యగురించి సంప్రతింపులని ఢిల్లీనుండి ఢిల్లీరాబలసిందిగా భారత ప్రధాని నెహ్రూ శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేని ఆహ్వానించినట్లు తెలిసింది.

ఇక్కడి భారత హైకమిషనరు బి. కె. కపూర్ నేడు శ్రీమతి సిరిమావోను సందర్శించి శ్రీనెహ్రూ వ్రాసిన ఒకలేఖను అందజేశారనే అందులోనే ఈ ఆహ్వానం ఉన్నదనీ తెలిసింది.

శ్రీమతి సిరిమావో ఢిల్లీవెళ్లటం వచ్చే రెండునెలల్లో జరగవచ్చునని ఆసుకొంటున్నారు.

ప్రభుత్వోద్యోగాలకు ముఖ్యార్హత సత్ప్రవర్తన

కేరళ న్యాయమూర్తుల తీర్పు

ఎర్నాకులం, నవంబరు 1: రాష్ట్రప్రభుత్వోద్యోగాలకు అభ్యర్థులను ఎన్నుకోవటంలో వారినడవడిక, గతచరిత్రలనుగురించి ఆలోచించటం అవసరమని కేరళ హైకోర్టు డివిజను బెంచి సభ్యులు ప్రధానన్యాయమూర్తి శ్రీ ఎం. ఎస్. మీనన్, శ్రీ జస్టిస్ ఎం. మాధవన్‌నాయర్ తీర్పు నిచ్చారు.

నడవడికను గురించి పరిశీలించే వ్యక్తులు మారుతున్న సిద్ధాంతాలు, తత్వాలను ముఖ్యంగా గమనించాలని వారన్నారు.

ఇద్దరు న్యాయవాదులు శ్రీ కె. చార్జి, శ్రీ నారాయణభట్ పెట్టుకున్న రిట్‌దరఖాస్తులను త్రోసిపుచ్చుతూ వారి తీర్పునిచ్చారు. కేరళ పబ్లిక్ సర్వీసు కమీషన్ జరిపిన వారిని మునసబులుగా ఎన్నుకున్నది. కమీషన్ జరిపిన పరీక్షలో వారు ముందరి స్థానాలను తెచ్చుకున్నారు. కాని ప్రభుత్వం వారికన్నా తక్కువ స్థానాలను సంపాదించిన కొంతమంది అభ్యర్థులకు మునసబు పదవులనిచ్చింది. అందువల్ల వారు రిట్ దరఖాస్తులు పెట్టుకున్నారు.

న్యాయమూర్తులు రాజ్యాంగంలోని 226 అధికరణం క్రింద తా మీమీదయంలో జోక్యం కల్గించలేమని తెల్పుతూ రిట్ దరఖాస్తులను త్రోసివుచ్చారు.

భారత్‌చే ఆయుధాల ఉత్పత్తి

ఢిల్లీ ఉద్యోగి వివరణ

హాంకాంగ్, అక్టోబర్ 31: భారతదేశం వీలైనంత త్వరితంగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి ఉత్పత్తి చేస్తుందనీ, చైనా-వ్రమాదం తీరిపోవటంలోనే యీ ఉత్పత్తిని నిరిపిచేస్తుందనీ భారత్ రక్షణ సామాగ్రి ఉత్పత్తిశాఖ కార్యదర్శి శ్రీ ఆదిత్య ఎన్‌ఝూనే డిక్కడ నిశదంజేశారు.

మందుగుండు ఫ్యాక్టరీలను పరిశీలించేందుకుగాను జపాన్, ఆస్ట్రేలియాలు దర్శించి శ్రీ ఝూ యిక్కడికి వచ్చారు.

సైనిక సన్నద్ధులు తయారుచేయటానికి భారతదేశం ఒక సంవత్సరం క్రిందటి, నిరాశమయ పరిస్థితినుంచి ప్రారంభించిందని ఆయన తెలిపారు.

'సైనికులు, లూసారి దాడిచేసినప్పుడు క్రిందటి పరికంటె గట్టిగా ప్రతిఘటించగలమని ఆశిస్తున్నాము అయితే వారట్లా సాహసింపరనే భావిస్తాను' అన్నారు.

వెంకటేశ్వర పి. హెచ్. డి. (లిఖిత) పరీక్షాఫలితాలు

తిరుపతి, నవంబర్ 2: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు 1963 జూలైలో నిర్వహించిన పి. హెచ్. డి. (లిఖిత) పరీక్షలో వ్యాయియినవారి నంబర్లు:

1. సంస్కృతం: 1.
2. తెలుగు: 2, 3.
3. సైకాలజీ: 4.
4. హిస్టరీ: 5 మాత్రం.
5. ఫిజిక్స్: 8 మాత్రం.
6. కెమిస్ట్రీ: 9.
7. బాటనీ: 10 టు 15.
8. జాలజీ: 16 టు 19.
9. జియాలజీ: 20.

సినీ పరిశ్రమకు వి. రామారావు సేవ

ఫిలిం మండలిలో చిత్రపటావిష్కరణ

మదరాసు, నవంబరు 1: దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి నేడు ఇంత ఉచ్చస్థితికి వచ్చి, నలన చిత్ర పరిశ్రమకు సేవ చేస్తున్నదంటే అందుకు శ్రీ వీరంకి రామారావు సాగించిన నిరంతర కృషియే కారణమని, సుప్రసిద్ధ ఫిలిం నిర్మాత ఫిలిం వాణిజ్య నుండలి అధ్యక్షుడు అయిన శ్రీ ఏ. యల్ శ్రీనివాసన్ నిన్న సాయంత్రం మండలి భవనంవద్ద స్వర్గీయ శ్రీ రామారావు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ పేర్కొన్నారు.

శ్రీ రామారావు మండలి వ్యవస్థాపక సభ్యుడుగాను కొంతకాలం సేనేజరుగాను వ్యవహరించి ఉన్నారని ఆయన చెప్పారు శ్రీ రామారావు మరణం ఫిలిం పరిశ్రమకు తీరని లోటు అన్నారు.

శ్రీ రామారావు కుటుంబ సహాయార్థం మండలి తరపున రు. 25 వేలకు చెక్కును, ఆయనకుమారుడు శ్రీ వాసుదేవరావుకు శ్రీ శ్రీనివాసన్ బహూకరించారు.

శ్రీ వాసుదేవరావు కృతజ్ఞతా పూర్వకముగా చెక్కును స్వీకరించారు.

శ్రీ రామారావు సన్నిహిత మిత్రుడు శ్రీ భూపతి కీర్తిశేషుని గుణగణాలను కొనియాడుతూ వ్రసంగించారు.

కుమారి నళిని నృత్య ప్రదర్శన

మద్రాసు, నవంబర్ 1: తమిళనాడులో నాట్యకళ ఎక్కడా లేనంత విస్తారంగా అభివృద్ధి చెందుతున్నదని అందు కిచట అనేకమంది నాట్యాచార్యులు ఉండటం. నాట్యకళను ఆదరించే వారు ఉండటం కారణాలని సినిడైరక్టర్ శ్రీ చేదాంతం రాఘవయ్య నేడిచట ఉద్ఘాటించారు:

మాంటు రోడ్డులోని బాలల మందిరంలో నేటి పాయంత్రం కుమారి ఎన్. నళిని అరంగేట్రం జరిపిన సందర్భంలో వారు ముఖ్య అతిథిగా హాజరైనారు.

మద్రాసురాష్ట్ర సమాచార, ప్రచారశాఖ మంత్రి శ్రీ జి. భూపతిరావన్ అధ్యక్షత వహించారు.

మద్రాసు విశ్వవిద్యాలయంలో సంగీతాచార్యునిగా పనిచేస్తున్న ప్రొ. సి. పాంబమూర్తి ప్రసంగిస్తూ ప్రపంచంలో ఎక్కడకూడా భారత నాట్యానికి సాటిరాచేది లేదన్నారు.

మద్రాసురాష్ట్ర పబ్లిసిటీశాఖ సహాయ డైరక్టర్ శ్రీనారాయణరావుకూడా ప్రసంగించారు.

ఈ ప్రముఖులంతా కుమారి నళినిని ఆశీర్వదించారు.

కుమారి నళిని వయస్సు 12 సంవత్సరాలు. ఇంజనీరింగు కంట్రాక్టర్ శ్రీ ఎస్. చిరంజీవరావు పుత్రిక. శ్రీ సరస్వతి గాన నిలయం, ట్రిప్లికేన్, డైరక్టర్ శ్రీమతి కె లలిత 93 వ శిష్యురాలు. కుమారి నళిని నుమారు మూడు గంటలసేపు వయస్సుకు, మించిన నాట్యకళా నైపుణ్యంతో, లలితమైన హావభావ ప్రకటనలతో ప్రేక్షకులను ముగ్ధులను చేసింది.

ప్రారంభంలో శ్రీమతి మీనాక్షి చిరంజీవరావు స్వాగతవచనాలు పల్కారు. కుమారి నళిని వందన సమర్పణ కావించింది:

మరొక ఏడాదిలో మలేరియా నిర్మూలన

మద్రాసు ఆశాభావం

మద్రాసు, అక్టోబర్ 30: మరొక ఏడాదిలో రాష్ట్రంలో మలేరియాను నిర్మూలించవచ్చునని మద్రాసు ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఇంతవరకు మలేరియా నిర్మూలన కార్యక్రమం సాధించిన అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి సంతృప్తిని కల్గించింది. 1963-64 సంవత్సరానికి రాష్ట్రప్రభుత్వం రు. 1,02,82,000 లను కేటాయించింది. క్రిందటేడు కేటాయించిన మొత్తం రూ 95,74,000 లు మాత్రమే.

జాతీయ మలేరియా నిర్మూలనా కార్యక్రమాన్ని 1958-59 లో ప్రవేశపెట్టారు. మొదటి దశలో మలేరియా వచ్చేకాలంలో అన్ని ప్రాంతాలలో డి. డి. టీని చల్లించారు,

రెండవదశలో వ్యాధి క్రిములను నిరోధించే విస్తృత కార్యకలాపాలకు పూనుకున్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రంలో 31 జట్లు పని చేస్తున్నాయి. (నాఫెన్)

ఎస్. కె. పి. డి. లో కాలక్షేపాలు

మద్రాస్, నవంబరు 2: శ్రీ కళ్యాణవర మేత్తరి దేవస్థానము కొత్వాల్ చావడిలో 4 వ తేదీ పా 6-30 లకు శ్రీ శివానంద రామదాసు కన్నయ్య వంతులు, శ్రీమతి పి. అనసూయమ్మ సంగీత హరికథా కాలక్షేపం చేస్తారు. 5 వ తేదీ పా 6-30 లకు శ్రీ అవంగరావార్యులుగారు 'శ్రీరామ సౌందర్యము' గూర్చి ఉపన్యసిస్తారు.

కంబోడియా పత్తికి ప్రచారం

మద్రాసు, అక్టోబరు 30: అమెరికన్ రకమైన 'కంబోడియా' పత్తిని అభివృద్ధి పరచటానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రయోగాలు జరుపుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు కనుగన్న రకం పత్తికి మాత్రమే ప్రోత్సాహం ఇస్తూ వచ్చింది. కాని ఉత్పత్తిదార్లు కంబోడియా పత్తిని పండించబడటానికి ఇష్టం చూపుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం దాని అభివృద్ధికి తగు ప్రోత్సాహం ఇవ్వటానికి నిశ్చయించింది. (నాఫెన్)

ఫ్యాక్టరీలకు చెరకు

రాష్ట్రాలకు అధికారాలు

కోయంబత్తూరు, అక్టోబరు 31: ఫ్యాక్టరీలకు తగినంత చెరకు సరఫరా అయేటట్లు చూడటానికి రాష్ట్రప్రభుత్వాలు భారత రక్షణ నిబంధనల ప్రకారం ఉత్తర్వులివ్వవచ్చును. కేంద్రం రాష్ట్రాలకు ఆ అధికారాన్ని ఇచ్చిందని, కేంద్ర వ్యవసాయమంత్రి డా. రామసుభాగ్‌సింగ్ నేడిక్కడ వెల్లడిచేశారు.

చెరకు ఉత్పత్తిదార్లు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఉన్న ఫ్యాక్టరీలకు చెరకును సరఫరా చేయాలంటూ నిర్బంధ ముద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను గురించి ప్రస్తావిస్తూ వారీ సంగతి వెల్లడించారు. అయితే చెరకుధరను పెంచించిన పక్షితంగా ఈ ఉత్తర్వులను అమలుచేయకుండానే ఫ్యాక్టరీలకు తగినంత చెరకు లభ్యంకావటంలో నెలకొనటమే మన్నం బండరని నారన్నారు.

నాసర్‌కు రాష్ట్రపతి ఆహ్వానం

కైరో, నవంబరు 2: వచ్చే ఏడాది అనగా అఫ్రో ఆసియా దేశాలను సందర్శించ నున్న సందర్భంలో భారతదేశానికి కూడా విచ్చేయవలసిందిగా రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ సమైక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌ను ఆహ్వానించారు.

ఇటీవల భారతరాయబారి శ్రీ అజీం హుస్సేన్ నేడు రాష్ట్రపతికిచ్చిన ఆహ్వానాన్ని సమైక్య అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి శ్రీ నుమ్మాద్ పాజికి అందజేశారు.

శ్రీ నాసర్ వచ్చే ఏడాది సింహళ, కంబోడియా, ఇండొనీషియా దేశాలను సందర్శించనున్నారు.

కార్యదర్శి రంగనాథన్‌కు పత్నీ వియోగం

న్యూఢిల్లీ, నవంబరు 2: పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రంగనాథన్ భార్య శ్రీమతి పద్మారంగనాథన్ స్వల్ప అస్వస్థతానంతరం నేటి మధ్యాహ్నం యిచట మరణించారు. ఆమె వయస్సు 42 సంవత్సరాలు.

మరణవార్త తెలియగానే రాష్ట్రపతి శ్రీ రంగనాథన్ నివాస గృహానికి వెళ్లారు. మంత్రులు, పౌర, సైనిక అధికారులుకూడా వెళ్లారు.

శ్రీమతి రంగనాథన్ శ్రీ టి. టి. కృష్ణమాచారి మేనకోడలు, జర్నలిస్టు, సంఘ సేవకురాలు.

క్రీడారంగం

డేవిస్ కప్ పోటీలో ఆర్. కృష్ణన్ వైఫల్యం

బొంబాయి, నవంబర్ 2: భారత భాంపియన్ ఆర్ కృష్ణన్ అమెరికా ఆటగాడు డెనిస్ రాల్‌స్టన్‌చే సరాసరి సెట్లలో నేడు ఓడిపోవడంతో డేవిస్ కప్ అంతర మండలం ఫైనలులో భారత్ స్థితి ఆశించినదానికంటె అధ్వాన్నపై పోయేటట్లున్నది.

సాధారణంగా చూస్తోంటే, అంత సులువుగా కట్టుగా కన్పించే 21 సంవత్సరాల వయస్సు గల అమెరికన్ ఆటగాడు రాల్‌స్టన్ తనను తాను కంట్రోలు చేసుకొని కృష్ణన్‌ను 6—4, 6-1, 13-11 గేముల తేడాతో పోడించేశారు. చివరి సెట్ గెలవడానికి సేపు పట్టింది.

ఇంతకుముందు మొదటి సింగిల్స్ న్యూఢిల్లీలో సెంట్రల్ ఇండియన్ ఛాన్ మెక్సిస్ (అమెరికా) భారత ఆటగాళ్ళలో ద్వితీయుడైన ప్రేమ్‌జిత్ రాల్‌సు 6-4, 6-3, 6-0 గేములతో పోడించివేసిన విషయం పాఠకులకు విదితమే. మొత్తం గంటబాపు కాలంలో ఈ మ్యాచ్ అయిపోయింది. రాల్ పోడిపోవడం భాయమని పోటీ ప్రారంభానికి ముందే అనుకొన్న మెక్సిస్ తన పేరు ప్రతిష్ఠలకు తగ్గట్టుమాత్రం ఆడలేదు.

మొదటి రెండు సెట్లలోరాల్, మెక్సిస్‌తో దాదాపు సమపుజ్జీగా ఆడినారు. రాల్ సర్వీస్, డ్రైవ్ అమిత పటిష్ఠంగా వున్నవి. రెండవ సెట్ మధ్యనుంచి రాల్‌కు ఆటపై పట్టు సడలింది:

రాల్‌స్టన్‌తో కృష్ణన్ ఆటతిరు భారత్‌కు చాలా ఆశాభంగం కలిగించింది. భారతీయుని కదిలికలోనే ఏదో భారం కన్పించింది. ఆమెరికను ఎల్లవేళలా తనపాద్దులో వుండివుంటే

ప్రపంచశాంతికి కృషి చేస్తున్న దురాక్రమణకు తలఒగ్గేది లేదు

కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం: అంతర్జాతీయరంగంలో ఇటీవలి నూతన పరిణామాలపట్ల హర్షప్రకటన

జైపూర్, నవంబర్ 2:

ప్రపంచంలో శాంతిస్థాపనకు వర్ధిల్లేందుకు భారత్ కృషి చేస్తున్నా దురాక్రమణకు తలఒగ్గేది లేదని, దురాక్రమణను ప్రతిఘటించేందుకు ప్రజలు సర్వసంసిద్ధులై వుండాలని కాంగ్రెస్ కార్యవర్గం నేడొక తీర్మానం ఆమోదించింది.

భారతప్రభుత్వపు విదేశాంగ విధానం ప్రపంచం మన్ననలు పొందినందుకు హర్షం వ్యక్తంచేసింది కూడా.

అంతర్జాతీయ వ్యవహారాలపై కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించినముసాయిదా తీర్మానం పాఠమిది:

"ఒకదేశం వైదేశికనీతి దాని స్వాతంత్ర్య రక్షణపైన, నీతినిజాయితీలపైన, ప్రజాభ్యుదయకృషిపైన ప్రధానంగా ఆధారపడి వుంటుంది.

ప్రపంచశాంతి అభ్యుదయాలదృష్ట్యాపై ముఖ్యాంశాలను కాంగ్రెస్ గమనించి సమస్త రాజ్యాలతోను మైత్రి సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి కృషిచేసింది. వలసపాలన నిర్మూలనకు, జాతివివక్షత రద్దుకు, ప్రపంచశాంతికి కాంగ్రెస్ కృషిచేస్తూ వచ్చింది.

ప్రపంచ ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా సర్వనాశనకర ఆయుధాసంఖ్య పెరిగిపోయి వందువల్లనూ ప్రపంచం మనలెనంటే యుద్ధావకాశాలు నిర్మూలించక తప్పదు.

ఐక్యరాజ్యసమితి లక్ష్యమూ యుద్ధనివారణే మానవజాతి మనుగడకూ అది అవసరం. పరిపూర్ణ నిరాయుధీకరణద్వారా, యుద్ధ నిషేధంద్వారా ఇది సాధ్యమౌతుంది. మన ప్రభుత్వం దృఢలక్ష్యం కూడా ఇదేనని ఐక్యరాజ్యసమితిలోను, నిఖిలప్రపంచంలోనూ చాటి చెప్పినాము.

"ఒకరికొకరు యుద్ధసన్నద్ధులై ఒకరంటే మరొకరు భీతిచెందుతూ, ఒకరినొకరు అనుమానిస్తూ, ప్రచ్ఛన్నయుద్ధవాతావరణంలోను, ఉద్రిక్తతలోను వుంటున్న సైనిక రక్షణవ్యవస్థలతో పొత్తు పెట్టదలచలేదు.

"తటస్థవిధానంలోను, శాంతియుత సహజీవనంలోను, ప్రపంచసమస్యల శాంతియుత పరిష్కారంలోను తమ దృఢవిశ్వాసాన్ని అఖిల భారత కాంగ్రెస్‌సంఘం పునరుద్ఘాటిస్తున్నది.

అణ్వస్త్రపరీక్షల నిషేధం

అణ్వస్త్రపరీక్షల నిషేధంపై ఇటీవల ఒడంబడిక జరగడాన్ని హర్షిస్తున్నాము. ఉద్రిక్త లగ్గలకు ఇది ప్రారంభమౌతుంది. ప్రస్తుత యుద్ధ నిర్మూలనకు దారితీయగల మరికొన్ని చర్యలు అమలులోకి రాగలవనే ఆశా భావం కలిగించిందికూడా.

నిజానికి మాస్కో ఒప్పందం పరిమిత మైనది. అయినా అది ప్రస్తుత యుద్ధ ధోరణిని ఖండించింది. ఆ ధోరణి అంతమొందడానికి నాంది పలికిందికూడా. అంచేతనే అది హర్షణీయమైనది.

అయుధోత్పత్తిలో, ముఖ్యంగా అణ్వస్త్ర నిర్మాణంలో మున్ముందు పోటీ నిలిచిపోగలదని, అణ్వస్త్ర నిర్మాణం, నిల్వ, వన్నలు నిషేధిస్తూ అంతర్జాతీయ ఒడంబడిక జరుగగలదని ఆశిస్తున్నాము.

దేశరక్షణ కృషి

దేశరక్షణ సన్నాహాలు తీవ్రతరం చెయ్యడం ప్రపంచశాంతి, సహకారాల కృషికిగాని, సమరహిత ప్రపంచ నిర్మాణానికి మనం సాగిస్తున్న కృషికిగాని విరుద్ధంకాదని అఖిల భారత కాంగ్రెస్‌సంఘం ప్రకటించదలచింది.

అస్త్రరహిత ప్రపంచంలో మనపై దురాక్రమణకూ అవ్కాశంలేదు; మనం దురాక్రమణకు దిగడానికి అవకాశం వుండదు.

ప్రస్తుతం మనదేశ అఖండత్వంపై అయుధాలతో దెబ్బతీయగలమనే బెదరింపులు వినవస్తున్నవి. మన స్వాతంత్ర్యానికీ అటువంటి ప్రమాదమే వచ్చివడింది. మన పొరుగుదేశాలైన చైనా, పాకిస్తాన్‌లు మనభూభాగాలపై దురాక్రమణలు సాగిస్తూనే వున్నవి. దురాక్రమణ నిరోధానికి, దురాక్రమణపరుల దుష్టాశయాల నైపుణ్యానికి నడుంకట్టడం ప్రజల విధ్యుక్తధర్మమై వున్నది. కాగా ప్రపంచ శాంతికికూడా ఇది అవసరం. దురాక్రమణ ఇరవురుకు లాభదాయకం కారాదు.

భారత ప్రభుత్వపు వైదేశికనీతిని సంపూర్ణంగా సమర్థిస్తున్నట్లు అఖిల భారత కాంగ్రెస్ సంఘం పునరుద్ఘాటిస్తున్నది. ప్రజలుకూడా ఈ పంథా అనుసరించడానికి కాంగ్రెస్‌వారు తగు ప్రచారం చెయ్యాలి.

"భారత్ వైదేశికనీతి విజయమొందింది. ఏదేశాలుకూడా దీనిని బలపరిచినవి; ఆమోదించినవి.

"దేశ స్వాతంత్ర్యాన్ని ఈ సంరక్షించుకొనడం, దేశం పటిష్టంగానను, గౌరవప్రభ్యాతులను నిలుపుకొనడం, ఇతరదేశాలతో మైత్రి, మంచి పెంచుకొనడం విదేశాంగ విధానానికి ప్రధాన ప్రాతిపదికలు.

చైనా దురాక్రమణ ప్రతీఘటన

భారత్ తన సైనిక, రాజకీయ: దౌత్య శక్తి సంపదలతో, వీటన్నింటికి మించి ప్రజల దీక్షా సంకల్పాలతో చైనా దురాక్రమణను నిరోధించ దేశం కృతనిశ్చయమై వున్నదని అఖిలభారత కాంగ్రెస్ సంఘం ప్రకటిస్తున్నది. శాంతిని అభిలషిస్తున్న దురాక్రమణను సహించేదిలేదు; సార్వభౌమాధికారాన్ని వదులుకొనేదిలేదు; లేదు.

కొలంబో మహాసభ ప్రతిపాదనలనుతదృష్టితోనే భారతప్రభుత్వ ఆమోదించిందని, బలపరిచిందని కాంగ్రెస్ సంఘం అభిప్రాయమై వున్నది. అంచేతనే దానిని సంతోషపూర్వకంగా ధ్రువపరచడమైనది.

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య

దక్షిణాఫ్రికాలోని భారతీయ సంతతివారికి అచ్చటి ప్రభుత్వం నిలువనీడ, బ్రతుకుతెరువు లేకుండా చెయ్యడం, వారిని అగౌరవపరిచి హీనపౌరులుగా చూడడం ఏ. ఐ. సి సి ఖండిస్తున్నది. దక్షిణాఫ్రికా ప్రభుత్వపు నిరంకుశ విధానాన్ని ఖండిస్తూ సమితిలో ఇతర రాజ్యాలతో కలసి భారత్ ఒక తీర్మానంపై వోటు చెయ్యడాన్ని బలపరుస్తున్నది. ఆ తీర్మానాన్ని పార్టుగల్‌మాత్రం బలపరచకపోవడం గమనార్హం. దక్షిణాఫ్రికాను నాగరిక రాజ్యాలకోవకు తెచ్చే చర్య లన్నింటిని ఏ. ఐ. సి. సి బలపరుస్తుంది.

"జాతి చివక్షణ నిర్మూలనకు ప్రపంచ రాజ్యాలు, శిశించి నూతన స్వతంత్ర ఆఫ్రికన్ రాజ్యాలు సాగిస్తున్న కృషిని ఏ. ఐ. సి. సి మెచ్చుకొంటున్నది.

అమెరికాలోని నీగ్రోలు ఇటీవల వాషింగ్టన్‌లో మహానిన్యాసం జరిపి తమ వాంఛితాన్ని క్రమశిక్షణతో, గౌరవంగా క్రమసమాలతో ప్రకటించినందుకు వారిని ఏ. ఐ. సి. సి అభినందిస్తున్నది. వారికి "గాంధీజీ మార్గదర్శి, ఆదర్శ మహాపురుషులు."

తెరిష్కోవ-నికోలాయ్‌వ్ వివాహ వార్త

మాస్కో, నవంబరు 1: వ్యోమయాత్ర కావించిన తొలిజంట వాలెంటీనా తెరిష్కోవా (26) మేజర్ ఆండ్రియన్ నికోలాయెవ్ (33) నేడో రేపో పెళ్లిచేసుకుంటారని నేడిచట నిశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది. వారి వివాహం మాస్కోలో పెళ్లిగుళ్లు జరిగే రెండు భవనాలలో కాక ఒక రిజిస్ట్రార్ ఆఫీసులో జరుగుతుందని కూడా తెల్పారు.

శరావతి ప్రాజెక్టుపై దర్యాప్తు

డా. కె. ఎల్. రావు ప్రకటనకు ప్రతిపక్ష నాయకుని నిరసన

బెంగుళూరు, నవంబర్ 1: మారుకొట్ల రూపాయల శరావతి విద్యుత్ ప్రాజెక్టును గురించి, దాని అజమాయిషీని గురించి దర్యాప్తు జరిపించవలసిన అవసరంలేదంటూ కేంద్ర నీటి వనరులు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డా॥ కె. యల్. రావు యిటీవల చేసిన ప్రకటన ప్రజలలో తీవ్ర అసంతృప్తి కలిగించిందని మైసూర్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. శివప్ప నేడొక ప్రకటన చేశారు.

బర్మాలో భారత రాయబారి

శ్రీ హక్సార్ నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 1: ప్రస్తుతం రోంలో భారతరాయబారిగా ఉన్న శ్రీ సుందర్ నారాయన్ హక్సార్‌ను బర్మాలో భారత రాయబారిగా నియమించినట్లు నేడొక ప్రకటన జరిగింది.

అక్టోబర్ 30 న బాంబవ్ (న్యూఢిల్లీ)లో పిల్లల కళా ప్రదర్శనానికి ఉపరాష్ట్రపతి డా॥ జకీర్‌హుస్సేన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కళాప్రదర్శనను ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ మ్యూజియం ఆర్టు, న్యూయార్క్, వారు కానుకగా పంపారు. అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ ఈ కానుకను శ్రీమతి ఇందిరాగాంధీకి అందజేశారు. ప్రదర్శనలోని వస్తువులను చూచి ఆనందంతో వివరాలు అడుగుతున్న పిల్లలకు శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానము చెబుతున్నప్పటి చిత్రము.

రక్తపాతం లేకుండా సోషలిజం స్థాపన

ప్రభుత్వ లక్ష్యం: శ్రీ నెహ్రూ వివరణ

జైపూర్, నవంబరు 3:

ప్రజాస్వామ్య సామ్యవాద స్థాపన భారత్ లక్ష్యము. ఈ లక్ష్యసాధనలో ఎలాంటి దౌర్జన్యముగాని, రక్తపాతముగాని జరుగరాదు, అని ప్రధాని నెహ్రూ చెప్పారు.

ఇక్కడ నిన్న జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రభుత్వవిధానాన్ని వివరిస్తూ ప్రధాని నెహ్రూ యింకా యిలా చెప్పారు:

"ప్రజాస్వామ్యానికి గట్టిగా అంటిపెట్టుకొనివుంటూ సామ్యవాదాన్ని స్థాపించాలని నిశ్చయించుకున్నాము. సామ్యవాదస్థాపన లక్ష్యసాధనలో మనము నిమ్మదిగా క్రమంగ పురోగమిస్తున్నాము.

దేశప్రజలలో సాంఘిక, ఆర్థిక సమానతను నెలకొల్పాలని కాంగ్రెసు కోరిక. అయితే ఈ సాంఘిక, ఆర్థిక సమానతను ప్రజాస్వామ్య మార్గాలద్వారా తీసుకరావలసివున్నది. ఈ విషయంలో కమ్యూనిస్టుదేశాలలో అనుసరించే పద్ధతితో పోల్చిచూస్తే, ప్రజాస్వామ్యపద్ధతి నిదానమైనదనడము వాస్తవమే. అయితే ప్రజాస్వామ్యపద్ధతి ఒకతూరి ప్రజల్లో పాతుకొన్నదంటే దానిప్రభావాలు చిరకాలంగావుంటాయి.

గత 15 ఏండ్లలో దేశలర్థికాభివృద్ధికి గట్టి పునాది వేయడమైనది. కాని తత్ఫలితాలు సంతృప్తికరంగావున్నవనీ ఇంకా చెప్పజాలకున్నాము. ప్రజలింకా దారిద్ర్యంతో బ్రతుకుతుండటము చూడటము నాకు విచారకరంగావున్నది. పరిస్థితులు మారాలి. ఇప్పటికంటే పరిస్థితులు ఇంకా ద్రుతగతిని మారాలి.

ప్రజాస్వామ్య, సామ్యవాదసమన్వయంగూర్చి కాంగ్రెసుసంస్థ కృషిసిగూర్చి ఇక్కడ అఖిలభారత కాంగ్రెసు సమావేశము చర్చిస్తుంది. వచ్చే జనవరిలో భువనేశ్వర్‌లో జరిగే కాంగ్రెసు సమావేశ ఆమోదార్థము ఈ విషయాలపై సిఫార్సులు చేయబడవచ్చు.

సామ్యవాదస్థాపనకు విప్లవం రావాలని కమ్యూనిస్టులు అంటూవుంటారు. ఇలా విప్లవంరావాలనడం నాకు నచ్చదు. దౌర్జన్యకాండ జరిగే ఎలాంటి ఘర్షణను మనము కోరడములేదు.

సమాజంలో మార్పును ఎలా తీసుకరావాలి అన్న విషయమై జైపూర్ కాంగ్రెసు సమావేశము నిర్ణయిస్తుంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వానికి కాంగ్రెసు ఆదేశాలుగా వుంటాయి. ఈ నిర్ణయాలను ప్రభుత్వము అమలు జరుపవలసి వుంటుంది.

సామ్యవాదంలో ముఖ్యాంశమైన భూ సంస్కరణలవల్ల ప్రస్తుతము ప్రభుత్వము తన కృషిని కేంద్రీకరిస్తున్నది. దున్నేవాడికే భూమి చెందాలని ప్రభుత్వము నిర్ణయించింది. ప్రభుత్వానికి, భూమి దున్నేవాడికి మధ్య ఎవ్వరూ వుండరాదు.

మారుతున్న ప్రపంచ పద్ధతికి అనుగుణంగా సమాజాన్ని మార్చడమెలా? అన్నదే కాంగ్రెసుపార్టీ, ప్రభుత్వాల ముందున్న సమస్య. నేటి పరిస్థితులలో జాగీర్దారులు, రాజులు, మహారాజులకు చోటులేదు.

కామరాజు పథకం సరైన పంథాలో తీసుకోబడిన మంచి చర్య. కాంగ్రెసును, ప్రభుత్వాన్ని రెంటిని కామరాజు పథకం కదిలించివేసింది. కామరాజు పథకము పదవీ విరమణ చేసినవారికి, చేయనివారికీ మంచిదని భావిస్తున్నాను. ఎందుకంటే ఇతరులను ఆదర్శంగా తీసుకొని పేర్కుకోవచ్చు.

దేశంలో అవినీతిగూర్చి అతిశయోక్తిగా చెప్పుకోవడం జరుగుతున్నది. అవినీతి వున్న దనటాన్ని ఎవ్వరూ కాదనలేరు, నార్వే, స్వీడన్‌లాంటి కొన్ని బరోపా దేశాలలో "ఓమ్ బుడ్స్‌మన్" పద్ధతి వుంది. ప్రజలు ఉన్నత హోదాలోవున్న వ్యక్తిపై కూడా ఫిర్యాదు చేయవచ్చు. అదేశాలలో "ఓమ్ బుడ్స్‌మన్" పద్ధతి బాగా పనిచేస్తున్నది. భారత్‌లోకూడా అదేపద్ధతిని అనుసరించేందుకు చలా ఇబ్బందులున్నవి. మొదటి కారణము భారత్ పెద్ద దేశము. రెండవది కొందరు ఫిర్యాదు చేయడమే తమపనిగా పెట్టుకొన్నారు

దేశంలో అవినీతిని నిర్మూలించాల్సివున్నది. ఈ విషయంలో ప్రజల సహకారాన్ని కోరుతున్నాము.

రాజస్థాన్ ప్రజలు కలసిమెలసి వుండటము ఇంకా నేర్చుకోలేదు. కాంక్షు మారుతున్నవనీ, దానితోపాటు అసూయకూడా మారాలని ప్రజలు తెలుసుకోవాలి. ప్రాచీన సంప్రదాయాల ఆధారంగా తమ పొక్కులగూర్చి కొందరు రాజస్థాన్ ప్రజలు మాట్లాడుతుంటారు.

భారత్ చాలాద్రుతగతిని పురోగమించలేకున్నది. ఇందుకు ఒక కారణము భారత్ ప్రజాస్వామ్యాన్ని అంటిపెట్టుకొని వుండటము. పైస్థాయిలోని కొద్దిమంది అధికార్లు నిర్ణయాలుచేసే వాటిని అమలుజరుపజాలరు. వాటి అమలుకు ప్రభుత్వం కోట్లాదిప్రజలను ఈ వెనుక వుండేట్లు చూడవలసివున్నది.

విజ్ఞానశాస్త్రము ప్రసాదించిన నూతన పద్ధతులను మనం నేర్చుకొనవలసివున్నది. వేరే మార్గములేదు. దేశంలోని ప్రతి వ్యవసాయదారుడు విజ్ఞానశాస్త్రాన్ని కొంతమైనా నేర్చుకోవాలి. శాస్త్రవేత్తకానవసరంలేదు. కాని నూతన పద్ధతులగూర్చి వీదో కొంత తెలుసుకొని వుండాలి.

భారత్‌పట్ల పాకిస్తాన్, చైనాశత్రువైఖరి నవంబంధించాయి. విభేదాలను పరిష్కరించుకోవాలని భారత్ కోరేకొద్దీ ఈ రెండుదేశాలు భారత్‌తో తమవిభేదాలను పెంచుతున్నవి. ఏమైనప్పటికీ, పశబలం బెదిరింపులకు తలొగ్గకూడదని భారత్ దృఢంగా నిశ్చయించుకున్నది.

దేశరక్షణను పటిష్టంచేసే కృషిలో నిమగ్నమై ప్రజలు ప్రాథమిక విధానాలను విస్మరించరాదు. భారత్‌లో ప్రజాస్వామ్యము వేళ్ళు పాతుకొన్నది. సామ్యవాదంవైపు క్రమంగా పురోగమిస్తున్నాము. మన ప్రధాన సమస్యలను మనమెట్లా పరిష్కరించుకుంటామోనని ప్రపంచమంతా చూస్తున్నది.

కామరాజు పథకమునుగూర్చి అఖిలభారత కాంగ్రెసు సమావేశము చర్చిస్తుంది.

అవినీతి నిర్మూలించబడనిదే సామ్యవాద స్థాపననుగురించి మాట్లాడటము నిష్ప్రయోజనము. మనతరము చరిత్రను సృష్టించవలసి వున్నది. ఈచరిత్రను మన చెయిదము వల్ల సృష్టించాలి.

దేశంలోని కోట్లాదిప్రజలకు ప్రాథమిక జీవితావసరాలను సమకూర్చడము ప్రభుత్వ కర్తవ్యమై వున్నది.

ఆంధ్రకుముందు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ ఇలా అన్నారు: కోట్లాది ప్రజల ప్రేమాభిమానాలను, విశ్వాసాన్ని చూరగొన్న శ్రీ నెహ్రూ ప్రధానిగా వుండటము దేశము యొక్క అదృష్టము. హనుమంతుడు శ్రీరామచంద్రునితో సహకరించిన విధంగా హనుమంతా శ్రీ నెహ్రూతో సహకరించి, దారిద్ర్యంపై పోరాటంలో అయన కృషిని సులువుచేద్దాం. చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికి మనలో అత్యంత ఐకమత్యము, జాతీయ సమైక్యత అవసరము.

ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా మాట్లాడుతూ, అంతర్జాతీయ వ్యవహారంలో ప్రధాని నెహ్రూ విధానమువల్ల ప్రపంచంలో భారత ప్రతిష్ఠ పెరిగినదనీ, చైనా ఏకాకి అయినదనీ అన్నారు.

మద్రాస్, నవంబరు 2: కిల్పాలు అమ్మినందునూను, ప్రధాన రాజధాని మాజస్ట్రేటు నేడు పాలు అమ్మే పరదన్‌కు రు 50 లు, పాండిపో నిర్వాహకుడు తులసికి రు 500 లు జరిమానా విధించారు. గేదెపాలల్లో 59% నీరు కలిపినట్లు తెలుస్తున్నది.

చంద్రగ్రహయానం: అమెరికా ఏర్పాట్లు

వాషింగ్టన్, నవంబరు 1: అపోలో చంద్రమండల వ్యోమ నౌకలో కొత్త టైంటేబుల్ ప్రకారం చంద్రుని యాత్రకు బయలుదేరే అమెరికన్ వ్యోమగాములు మొదట భూ ప్రదక్షణలు చేస్తారని అమెరికన్ వ్యోమ పరిశోధన సంస్థ (నాసా) ప్రకటించింది.

పూర్తి అపోలో వ్యోమ నౌకలో మూడు భాగాలు ఉంటవి. ఒకటి వ్యోమగాములు ఉండే చోదక మందసం (కమాండ్‌కాప్సూల్) రెండవది ఇంధనం, శాస్త్ర పరికరాలు ఉండే సర్వీసీ విభాగం. మూడవది చంద్రుని పైదిగే చిన్న చంద్ర వాహనం.

పూర్తి అపోలో వ్యోమ నౌకలో మనుషులు భూ ప్రదక్షణలు చేసే కార్యక్రమం 1967 లోకాక, 1966 లోనే జరుగుతుందని నాసా బుధవారంనాడు వెల్లడించింది. ఈ కొత్త కార్యక్రమం ప్రకారం అపోలో వ్యోమ నౌకలో మనుష్యులు ప్రయాణం చేయడానికి సంబంధించి, ముందు ఏర్పాటు చేసుకొన్న నాల్గు యాత్రలను రద్దు చేయటం జరిగింది. మామూలు కార్యక్రమం ప్రకారం ఈ యాత్రలు శాటరన్—1 రాకెట్లతో 1965 లో ప్రారంభం కావలసి ఉన్నది.

సంపూర్ణ అపోలో వ్యోమనౌక ప్రయోగానికి అంతకంటే శక్తివంతమైన శాటరన్ 1 బి. రాకెట్లను వినియోగిస్తారు.

అమెరికా 1970 లో చంద్రగ్రహంపై మనుషులను ఉంచాలనుకొంటున్నది. ఈ యాత్రకు అత్యంత శక్తివంతమైన శాటరన్—5 రాకెట్లను వినియోగిస్తారు.

"అపోలో వ్యోమనౌక ప్రయోగాన్ని మొదటినుంచి చివర వరకు పూర్తి జాగ్రత్తలతో నిర్వహించటం ద్వారా వ్యోమగామి భద్రతకు, చంద్రునిపై దిగబోయేముందు ప్రదక్షిణలను విజయవంతంగా ముగించటానికి తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుం"దని నాసా తెలిపింది.

శాటరన్—1 ద్వారా ప్రయోగించబడవలసిన అపోలో వ్యోమ నౌకలో పాండే యాత్రా నిర్వహణ అనుభవాలను జెమినీ కార్యక్రమం ద్వారా వ్యోమగాములు పొందగలరు" అని నాసా ప్రకటించింది.

ఈ కొత్త మార్పువల్ల 5 కోట్ల డాలర్లు పొదుపు కాగలదు. 1963 జూలై 1 తో ప్రారంభమైన ఆర్థిక సంవత్సరానికి నాసా ఖర్చులకుగాను కాంగ్రెసు (అమెరికన్ పార్లమెంటు) మంజూరు చేసిన 353 కోట్ల డాలర్లతో పీ పని జరిగిపోగలదు.





ఆ ప్రత్యేక ప్రచురణలోనే, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్
"ఆంధ్రప్రదేశ్"
(సచిత్ర మాసపత్రిక)
ఉగ్యోదిన సంచిక
ముఖ్యమంత్రుల లేఖ, సందేశాలు, వ్యాసాలు, తమిళనాడు, సరిక ముఖ్యులు, తెలుగువారలు, తెలుగు-ఉర్దూ, ఆంధ్రదేశం, బాగాయితదేశం, నంటే మూడూలు శీర్షికల క్రింద ఉత్తమ వ్యాసాలతో-ఉద్యోగపైన కథలతో - కవితలతో యెక్కువ పేజీలతో వెలువడుతున్నది.
తమిళ (నవంబరు) లెయగు "ఆంధ్రప్రదేశ్" 8 వ జ్ఞాపకార్థ "ఆంధ్రప్రదేశ్" దివ్యదీపావళి సంచికగా తెలుగులో రంగు రంగుల చిత్రాలతో మరో పర్యచిత్రంలోకూడా వెలువడుతున్నది.
కవిత:—జంధ్యాల లక్ష్మీనారాయణ శాస్త్రి, కప్పగంతు వెంకట్రావు, యతోకాంత్, అరపాడ ధర్మారావు, బొబ్బిలి సుబ్రహ్మణ్య వర్మ, మూలి గోపాలకృష్ణయ్య, యస్. టి. పి. వి. రామారావు — సురభి నరసింహం, యింకా.....యింకా.....
వ్యాసాలు:—డాక్టర్ యస్. రాధాకృష్ణన్, జలదాని ప్రసాదరావు, పి. వి. నరసింహారావు, యం. పి. పాండ్, డాక్టర్ యస్వీ జోగారావు, ఓ. నీలకంఠశాస్త్రి, కొత్త భావయ్యదొర. యింకా...యింకా...
కథలు:—జి. రామకృష్ణ, రమణలాల్ వసంత దేశాయ్ (గుజరాతీ మూలం) యస్. వి. ఆర్. శేషగిరిరావు (అనువాదం)
ఎక్కువ కాపీలు కావలసిన వీజెంట్లు వెంటనే తెలియపరచాలి
సంవత్సర చందా రూ 3.00 లు మాత్రమే
విడిప్రతి 0-25 నయాపైసలు
కాపీలు నీజంట్సవద్దనుంచిగానీ యీ క్రింది చిరునామానుంచిగానీ పొందవచ్చును.
డైరెక్టర్ - సమాచార పౌర సంబంధాల శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.



రాష్ట్ర వార్తలు

విజయవాడ శంకర మఠంలో వేదపండితుల సన్మానం

విజయవాడ, అక్టోబరు 30 : శ్రీ దేవీ నవరాత్రుల సందర్భమున స్థానిక శ్రీ శృంగేరీ శంకర మఠములో ఆంధ్రదేశములోని వివిధ ప్రాంతముల నుంచి వచ్చిన వేదశాస్త్ర పండితులు 200 మందికి ఘన సన్మానము జరిగింది. సభకు ఆర్షమతాభిమానులు, పుర ప్రముఖులు వచ్చారు— శ్రీ శృంగేరీ పీఠాధిపతుల ఆశీస్సులతో జరిగిన ఈ తృతీయ వేదశాస్త్ర విస్తృతభికు విచ్చేసిన పండితులకు శంకర మఠం పక్షమున శ్రీ మల్లెల శ్రీరామమూర్తి స్వాగతము చెపుతూ— వేదమతము పట్ల— వేదశాస్త్రములపట్ల ప్రజలు చూపుతున్న ఆదరణను ప్రస్తుతించి, మఠములో జరుగుతున్న కృషిని వివరించి, ఇంతమంది వేదశాస్త్ర మర్మజ్ఞ పండితులు ఒకచోట చేరడం మహాద్భాగ్యంగా వర్ణించారు.

సభకు బ్రహ్మశ్రీ ఛైందుకూరి సుబ్రహ్మణ్య ఘనపాఠీ సోమయాజులుగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులునూ, బ్రహ్మశ్రీలు బ్రహ్మవిద్యాలంకార ముదిగొండ వెంకటరామ శాస్త్రి, సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి, కామకోటి పీఠ పండితులు రామస్వామి శర్మ ఘనాపాఠీ, సాంగవేద భాస్కర కుప్పాలక్ష్మణధాని ప్రభృతులు వేదముల మహిమను గురించి— దేవీ నవరాత్రుల ప్రాముఖ్యమును గురించి— ఉపన్యసించి— శంకర మఠములో జరిగే పండిత సత్కారమునకు విశేషప్రాముఖ్యం కలదని వివరించారు.

వేదగోష జరిగిన తర్వాత పట్టణ వాసుల నుంచి పేకరించబడిన ధనము నుంచి విద్యతాహితాగ్రులు, ఘనాపాఠులు వేదశాస్త్ర పండితులు సహా 200 మందికి ధనఫలములు సమేతముగా సత్కారము జరుపబడినది. శ్రీ శృంగేరీ పీఠాధిపతులు ఈ సత్కారమునకై రు 50లు పంపించారు. ప్రత్యేకంగా శ్రీ మాగంటి సూర్యనారాయణగారు పై పండితులందరినీ ధనముతో సత్కరించారు.

శ్రీ మల్లెల శ్రీరామమూర్తి శ్రీ శృంగేరీ పీఠాధిపతులు పంపిన ఆశీస్సులను చదివి వినిపించి, సత్కారమునకు తోడ్పడిన వారికీ, పండితులకు వందనములర్పించి మఠంలో జరిగే గురుకులమునకు తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేశారు. శ్రీ కామకోటి పీఠాధిపతులు తమ పండితుల ద్వారా ఆశీస్సులు ప్రసాదం పంపించారు— ఈ కార్యక్రమమును శంకర మఠం పక్షమున శ్రీ మల్లెల శ్రీ రామమూర్తి, శ్రీ చల్లపల్లి కృష్ణమూర్తి కార్యకర లుగా నిర్వహించారు.

హోమియో వైద్య విద్యా పద్ధతులు

రాష్ట్రసంఘ విభాగంవారి సూచనలు

రాజమండ్రి, అక్టోబరు 30 : ఆంధ్రప్రదేశ హోమియో వైద్యసంఘం కోస్తా జిల్లాల శాఖ సర్వసభ్య సమావేశం, డాక్టర్ మాదిరాజు రామకృష్ణారావు అధ్యక్షతను జరిగింది.

హోమియో వైద్య విద్య సిలబస్, రిజిస్ట్రేషను రూల్సు వగైరాలు అన్ని రాష్ట్రాలలో ఒకే మాదిరిగా ఉండటం ఆంధ్ర వైద్యమూ ఆచారణీయమూ గనుక అట్లు స్థాయిలోకి రూపొందించమని ప్రభుత్వం వారిని ఈ సమావేశంలో కోరారు. హోమియో వైద్య శిక్షణలో శస్త్ర చికిత్సతో కూడిన ర్ సంవత్సరం డిగ్రీ కోర్సునూ, రెండు సంవత్సరముల డిప్లొమా కోర్సునూ ఏర్పరచ ప్రదేశ ప్రభుత్వం ఏర్పడినట్లు చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. హోమియో వైద్యశాఖ పాలనకు ప్రత్యేక డైరక్టరేటుండాలన్నారు స్థిరులు కలిసిన మంచుల చట్టమును హోమియో మంచుల సంస్థలకూ నైద్యులకూ అనుసరింపజేయకుండా ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.

మన రాష్ట్ర పల్లికు పెల్లు ఆక్సులో—కలరా, మశూచి వంటి జాడ్యములను హోమియో— యునాని వైద్య పద్ధతులలో కుదర్చు కొనుటకు వీలుగా నిబంధనలు సవరించాలని కోరారు. హోమియో వైద్య రిజిస్ట్రేషను గడువు 1966 వరకూ పొడగించమన్నారు. (స్వ. వి)

చిత్తూరులో స్వతంత్రపార్టీ కార్యవర్గం సమావేశం

విజయవాడ, నవంబరు 1: ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గం అత్యవసర సమావేశం నవంబరు 7 వ తేదీన చిత్తూరులో జరుగుతుందని పార్టీ కార్యదర్శి శ్రీ జి. హనుమంతరావు ప్రకటిస్తున్నారు.

సమావేశంలో 17 వ రాజ్యాంగ సవరణకు సంబంధించిన అందోళనోద్యమం గురించి, పార్టీ పునర్వ్యవస్థీకరణ విషయాలను గురించి చర్చిస్తారని వారు తెల్పారు.

అఖిలభారత స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ప్రొ. ఎన్. జి. రంగా కూడా సమావేశంలో పాల్గొంటారు.

గుడివాడలో కాజకీయ పాఠశాల

గుడివాడ, అక్టోబరు 31 : గుడివాడ రాజకీయ పాఠశాల నవంబరు 1 నుంచి ప్రారంభించబడుతుందనీ, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారనీ, లోగడ ప్రకటించబడింది. కాని రాష్ట్రవ్యాప్తంగా అధిక వర్షాలవల్ల ఏర్పడిన ఇబ్బందులవల్ల పాఠశాల ప్రారంభోత్సవాన్ని వాయిదా వేసినట్లుగా తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనుకూరి సత్యనారాయణ తెలియ జేస్తున్నారు. (స్వ. వి.)

నెల్లూరు జిల్లా పరిషత్

భవనం మొదటి అంతస్తుకు ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, అక్టోబరు 31 : నెల్లూరు జిల్లా పరిషత్ భవనమున మొదటి అంతస్తుకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు. సభకు జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సభాధ్యక్షులు భవన నిర్మాణ మొర్చిన ఇంజనీరు శాఖవారి కృషిని ప్రశంసించారు. సమితుల వ్యవహారాలను గురించి ప్రస్తావిస్తూ సమితులకు సంబంధించిన ఉపాధ్యాయులను ఆ సమితులలో ఉద్యోగములో చట్ట విరుద్ధముగ జేర్చుకొని, జిల్లా పరిషత్తును వారి సర్వీసు రిజిష్టర్లు ఇమ్మని కోరుట సబబైనది కాదన్నారు. ఆ విషయం జిల్లా కలెక్టరు దృష్టికి కొని రాబడినదని చెప్పారు. వ్యక్తులు ఏ పార్టీకి చెందిన వారైనను నిష్పక్షికముగ పరిపాలించుటయే తమ లక్ష్యమన్నారు. జిల్లాలో సకాలంలో వర్షములు కురియనందున చాల ప్రాంతము లందు పంటలు దెబ్బతిన్నవని, వానిని పరిశీలించుటకై జిలా పరిషత్తు ప్రత్యేక సమావేశం జరుపుతుందని కూడ చెప్పారు.

శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు మాట్లాడుచూ "సర్వమును కప్పి పుచ్చి గోరంతలు కొండంతలుగా పరిషత్తును గూర్చి విమర్శించుట సముచితం కాదన్నారు.

జిల్లా పరిషత్కార్యదర్శి శ్రీ మల్లికార్జునగారు వందన సమర్పణ చేశారు.

వరద బాధితులకు గుడివాడ రోటరీక్లబ్ సేవ

గుడివాడ, అక్టోబరు 31 : గుడివాడ రోటరీ క్లబ్ సభ్యులు శ్రీ వి. రామమోహన్ రావు, శ్రీ బి. రామబ్రహ్మయ్య, శ్రీ బి. అర్జునరావు క్లబ్ తరపున కొల్లేరులోని వరద బాధిత ప్రాంతాలను సందర్శించి అచ్చటి ప్రజలకు సహాయాన్ని అందించారు. ఇందులో వారికి కొల్లేరు రైతు రక్షణ సంఘ సభ్యుడు శ్రీ వై. భాస్కరరావు తోడ్పడ్డారు. ఆంధ్రప్రభ విలేఖరి కూడా రోటరీ క్లబ్ సభ్యులతో ఆ ప్రాంతాలను సందర్శించారు.

ఈ బృందం గుడివాడనుండి పాలకొల్లుకు కారులోనే వెళ్ళి అచటినుండి చిన్న పడవమీద చంద్రాయ వరద నీటిలో ప్రయాణం చేసి శ్రీ రామపాడు శివారు నగల చిన్న గ్రామానికి వెళ్ళింది. ఈ గ్రామంలో 25 గుడిసెలున్నాయి. సుమారు 100 మంది జనాభా ఉన్నారు. గ్రామస్థులు గట్లు కట్టి అప్రమత్తతో కావిళ్ళ కావి ఒక గుడిసెను మాత్రం మునిగిపోకుండా రక్షించుకోగల్గారు. బైలుంగిరి పాకలంక ప్రజలకు ఈ బృందం పాలపొడి, పంచదారను పంచిపెట్టింది. వరిపొలాలు నడుం లోతు నీటిలో మునిగి ఉనాయి. గ్రామంలోని గుడిసెలు గోడల వరకు మునిగిఉన్నాయి. స్త్రీలు, పురుషులు, పిల్లలు తమ పశువులతోపాటు ఎత్తయిన ప్రదేశంలో రక్షణ తీసుకుంటున్నారు. ఇచట 750 మంది ప్రజలున్నారు. వారికి రోటరీ సభ్యులు పాలపొడి, పంచదార పంచిపెట్టారు. ప్రజలు మురికి నీటిని త్రాగుతున్నందున అంటు రోగాలు సోకుతాయేమోనని భయపడుతున్నారు.

అచటినుండి 600 మంది జనాభా కల పెనుమూక అంకము, అచటినుండి నందిగాడు అంకము వెళ్ళారు. నందిగామంలో బుడమేరు, చంద్రాయ కాల్వ రెండూ కలిస్తాయి కాబట్టి అచట పరిస్థితి అన్నిటికన్నా భీభత్సంగా ఉన్నది. ఈ రెండు గ్రామాలలో త్రాగటానికి నీరు దొరకటంలేదు. వారు తెప్పలపై పక్క పెళ్ళి మురికినీటిని తెచ్చుకుంటున్నారు. ఈ గ్రామాలు కొల్లేరు ప్రాంతంలోని మరో 40 అంక గ్రామాల పరిస్థితి ఈ విధంగానే ఉన్నదని గ్రామస్థులు తెల్పారు. నీరు పూర్తిగా తీయటానికి సుమారు 20 రోజులు పట్టవచ్చునని భావిస్తున్నారు. తాత, ముత్తాతలు కూడా ఎన్నడూ ఇంత ఘోరమైన వరదలను చవిచూడలేదని గ్రామస్థు లంటున్నారు.

ఈ ప్రాంతాల వారికి ఆరోగ్యశాఖ తక్షణం సహాయం పడాలని, అంటు రోగాలు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రోటరీ క్లబ్‌వారు భావిస్తున్నారు. (స్వ. వి.)

పశువైద్య శిక్షణాశాలలో దసరా వేడుకలు

తిరుపతి, అక్టోబరు 31 : శ్రీ ఆదంట జాషువాగారం అక్టోబరు 26 న తిరుపతి ఆంధ్రా పశువైద్య శిక్షణాశాలలో స్టైనర్స్ సంఘం వారి దసరా వుత్సవాలను ప్రారంభించారు. శ్రీ బి. గోపాలం వెంకటేశ్వరస్వామిపై 'అభయ మాభయం' అని రచించిన భక్తి గీతాలను గానముచేసి కొత్తగా కార్డు స్టేయరుకు ప్రారంభోత్సవము చేశారు. తరువాత తమ రచనలు కొన్నింటిని చదివి వినిపించారు.

కార్యనిర్వాహకులు లక్ష్మణాచార్, నాగేశ్వరరావులు స్వాగతము పలుకగ సమర్పణ చేశారు. వార్డెన్ శ్రీ పి. యల్. నారాయణరావు, ఇంగ్లీషు డిపార్టుమెంటులు చెందిన శ్రీ జి. నాగేశ్వరరావుకూడా మాట్లాడారు. శ్రీ వి. ఎ. కె. రంగారావు ప్రారంభకులను సభకు పరిచయం చేశారు.

అనంతరం జరిగిన వినోద కార్యక్రమంలో సంగీత శిక్షణాశాలకు చెందిన శ్రీ పసుపతి కీర్తనలు గానముచేశారు, గోవిందస్వామి నాయుడు లక్ష్మణాచార్ చోపాటు పాడారు. అమ్మాయిలు శ్రీ కృష్ణప్రియ (రజ్ మహల్)చే నృత్యప్రదర్శనము జరిగింది.



మిట్సుబిషి (జపాన్) నౌకానిర్మాణసంస్థ ఉపాధ్యక్షులు శ్రీ మట్సుషిటు నాయకత్వాన మనదేశానికి వచ్చిన జపాన్ ప్రతినిధివర్గం అక్టోబర్ 31న న్యూఢిల్లీలో రవాణాశాఖమంత్రి శ్రీ రాజబహదూర్‌ను కలుసుకొన్నారు. కొచ్చిన్‌లో నౌకానిర్మాణసంస్థను నెలకొల్పడానికి సాంకేతిక ఆర్థిక సహాయం సమకూర్చే విషయమై ఈ ప్రతినిధివర్గం భారతప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

సీల్డన్ మానిఫీ

మైసూరు కళాశాలలో పనిచేయ వస్తున్న అమెరికన్ ప్రొఫెసర్

మద్రాసు, అక్టోబరు 30 : ప్రముఖ పత్రికా రచయిత, సాంఘిక శాస్త్రాచార్యులూ అగు సీల్డన్ మానిఫీ మైసూరు రాష్ట్రంలో తుమ్కూరులోని కలవరరు కళాశాలలో ఆరు లేక ఎనిమిది వారాలపాటు సాంఘిక శాస్త్ర ఉపన్యాసాలు ఇవ్వటానికి వెళ్ళతూ నేడు మద్రాసులో కొంచెం సేపు ఆగారు. వాషింగ్టన్ (సియాటిల్) యూనివర్శిటీ సాంఘిక శాస్త్రంలో ఎం. ఏ. డిగ్రీ ఈయనకు ఉన్నది.

శ్రీ మానిఫీ ఈ ఉపన్యాసాలు ఇస్తూ, మైసూరు గ్రామాలలో రేడియో శ్రోతలు, పత్రికలు చదివేవారు మొదలగు విషయాల మీద పరిశోధన చేస్తారు. చిన్న బస్తీ వార్తా పత్రికల విషయంలో ఈయనకు దీర్ఘవాసభావం ఉన్నది. కాలిఫోర్నియా రాష్ట్రంలో 400 జనాభాగల "పేక్ ఓక్స్" అనే ఊళ్లో ఉన్న చిన్న వార పత్రికను కొని 8 సంవత్సరాల 12 సంవత్సరాల పాటు నడిపారు. 1960 నాటికి అయిదు పెద్ద వార పత్రికల పాఠకులు అయినారు. ఈ పత్రికలు "పేక్ ఓక్స్ పరిసర గ్రామాలకు వెళ్ళుతుంటవి.

1961 నుంచి 1963 వరకు వారాని కొక రోజు టెలివిజన్ కార్యక్రమం నిర్వహించేవారు. కాలిఫోర్నియా రాష్ట్రంలో శాక్రమెంటో టి. వి. "స్టేషన్‌నుంచి "మీ వాకిట్లో యాత్ర ప్రపంచం" అన్న శీర్షిక నిర్వహించేవారు. అంతకుముందు 1945—46 లో "మన విదేశాంగ విధానం" అన్న శీర్షికక్రింద ఎన్. బి. సి. నిర్వహించే రేడియోలో కార్యక్రమానికి మోడరేటర్ (దర్శకుడు)గా పని చేశారు.

1943 లో ఈయన "ఎస్కేపిస్ట్ మెంట్ యు. ఎస్. ఏ." అనే గ్రంథం వ్రాశారు. ప్రపంచ యుద్ధంతో అమెరికా సంబంధాలు ఈ పుస్తక ఇతివృత్తం.

శ్రీ మానిఫీ ట్రిబ్యూన్ స్టైల్ మానిటర్ పత్రికకు ఇంకా ఇతర అమెరికన్ పత్రికలకు వ్రాస్తుంటారు.

ఇండియా రావటం తనకు సంతోషదాయకంగా ఉన్నదన్నారు. ప్రపంచంలో ఇండియా అతి కుతూహలకరమైన, కీలకమైన దేశం" అన్నారీయన.

గుంటూరుమున్సిపల్ ఎన్నికలు

ప్రజాసమితికి, పౌరసంఘటనకు ముఖాముఖి పోటీ

గుంటూరు, నవంబరు 1: ఈ పురపాలక సంఘానికి ఎన్నికలు ముహూర్తం ఇంకా బదు రోజులు మాత్రమే ఉండటం చేత, నిరోధపత్రాల ప్రచారం ఉధృతమైంది. ఏదో కొన్ని వార్డులలోతప్ప, తతిమ్మా వార్డులలోనూ కమ్యూనిస్టు పార్టీ నిలబెట్టిన ప్రజాసమితి అభ్యర్థులకు జనసంఘం సహా కమ్యూనిస్టేతర పార్టీలను కలిసి పౌర సంఘటన తరపున నిలబెట్టిన అభ్యర్థులకు మధ్య ముఖాముఖి పోటీ జరుగుతోంది. పౌర సంఘటన మొత్తం 28 మంది అభ్యర్థులను నిలబెట్టింది. అందులో ఇద్దరు పోటీలేకుండా నెగ్గినట్లు చెబుతున్నారు.

నిన్న సాయంత్రం గాంధిపార్కులో, పౌరసంఘటన ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. శ్రీ ఆర్. ఎల్. నారాయణ అధ్యక్షత వహిస్తూ, పౌర సంఘటన ఎన్నికల ప్రణాళికను సభలో ఎరుకపరచారు. పౌర సంఘటన అభ్యర్థులందరినీ గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి ఎన్నికల ప్రణాళికలో గల 13 అంశాలను వివరించారు, పౌర సంఘటన నిలబెట్టిన అభ్యర్థులను సభవారికి పరిచయం చేశారు. వివిధ పార్టీలు, పార్టీల తరపున అభ్యర్థులను నిలబెట్టరాదని నిర్ణయించుకున్నందున, ప్రజాస్వామ్య పరిరక్షణకు, కమ్యూనిస్టు వర్గానికి వ్రతిగా పౌరసంఘటన రూపొందించాయి.

శ్రీ చేబోలు హనుమయ్య, క్రితం లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ టిక్కెట్‌పై శ్రీ రంగాతో పోటీ చేసిన శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహారావు, ఇప్పుడు కమ్యూనిస్టులకు ప్రచారంచేసి పెడుతున్నారని ఆరోపించారు. శ్రీ ఎం. నాగేశ్వరరావు, వై. తిరుపతయ్య, షేక్ గఫీర్‌సాహెబ్ ప్రభృతులు సభలో ప్రసంగించారు.

ముంగండ ఉన్నత పాఠశాల భవనానికి శిలాన్యాసం

అంబాజీపేట, అక్టోబరు 31 : ముంగండలోని శ్రీ పెనుమర్తి వెంకట్రామయ్య పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక భవనం నిర్మించే నిమిత్తం, సమీపంలోని రావిపాడు గ్రామ కాపులస్థులు శ్రీ రామాబొట్ల సుందరరామశాస్త్రిగారు ఐదు వేల రూపాయలు లాభం విరాళం ఇచ్చినట్లు, పాఠశాలపాలక వర్గఅధ్యక్షులు శ్రీమతి పిన్నింటి బాలాంబ తెలియజేశారు. వారైరులో బి. ఏ. ఆనర్సు కోర్సు చదువుతూ అకస్మాత్తుగా మరణించిన తమకుమారుడు శ్రీ పార్థసారథి పేరిట భవనం నిర్మించాలని దాత శ్రీ సుందర రామశాస్త్రి కోరారు. (స్వ. వి)

ఎండ్రిన్ త్రాగి మరణం

బాపట్ల, అక్టోబరు 31 : 21 సంవత్సరాల వయస్సుగల వైశ్య యువకుడు గత రాత్రి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. ఎండ్రిన్ మందు తాగినందువల్ల అనుమానించబడుతున్నది. టౌన్ పోలీస్ ఇన్స్పెక్టరు శ్రీ అట్లూరి సుబ్బారావు కేసు రిజిస్టరు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ నారంలో ఎండ్రిన్ విషంవల్ల సంభవించిన మరణాల్లో ఇది రెండవది. సాధారణంగా అన్ని పైరులకు ఉపయోగించే క్రిమి కీట సంహారిణి అయిన ఈ ఎండ్రిన్ మందు అమ్మకాన్ని, వాడకాన్ని నిపుణులైన శాస్త్రజ్ఞుల ద్వారానే జరుపితే మంచిదని భావిస్తున్నారు.

రామాయమ్మ మృతి

కాకినాడ జర్నలిస్టుల సంతాపం

కాకినాడ, నవంబర్ 1 : నిన్న కాకినాడ జర్నలిస్టుల సంఘంవారు సంఘాధ్యక్షుడు శ్రీ జె. నారాయణమూర్తి అధ్యక్షతన సమావేశమై దేశోద్ధారక నాగేశ్వరరావుపంతులుగారి ధర్మపత్ని శ్రీమతి రామాయమ్మగారు మరణించినందుకు తీవ్రసంతాపాన్ని తెల్పుతూ, శ్రీ ఎన్. శంభుప్రసాద్, వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానంచేశారు. తీర్మానాన్ని ఆంధ్రపత్రిక పత్రికి శ్రీ వి. సూర్యనారాయణ ప్రతిపాదించారు.

* * *

కాకినాడనుండి కర్నూలుకు బదిలీయైన బిల్లా ప్రజాసంబంధాల అధికారి శ్రీ ఎన్. దొరైస్వామికి ఏడ్కోలిచ్చే సమిత్తం సంఘం నడిపట సమావేశమైంది. వారిగౌరవార్థం టిపిటిసిలు ఇవ్వబడింది, శ్రీ జె. నారాయణమూర్తి పత్రికాప్రతినిధులు శ్రీ పి. రాజారావు, శ్రీ ఎన్. విజయభాస్కర్, శ్రీ వి. సూర్యనారాయణ ప్రసంగిస్తూ శ్రీ దొరైస్వామి, సేవలను ప్రస్తుతించారు. వారి పదవీకాలంలో ప్రజాసాక్షి, తదితర ప్రభుత్వ కార్యక్రమాలు వేగాన్ని పుంజుకున్నాయని వారన్నారు. శ్రీ దొరైస్వామి సముచితంగా జవాబు నిచ్చారు.

శ్రీ సి. తారక రామారావు మృతికి సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 25 : శ్రీ దుర్గా కళా మందిరం సినిమాహాలులోని పనివారు నేడు శ్రీ పి. వి. శేషగిరిరావు అధ్యక్షతను సమావేశమై విజయ పిక్చర్స్ సేలింగ్ పార్టనర్, శ్రీ దుర్గాకళా మందిరం కౌలుదారు అయిన శ్రీ చెరుకూరు పూర్ణ చంద్రరావుగారి కుమారుడు శ్రీ తారక రామారావు అకాల మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

శ్రీ గాయత్రీ ప్రెస్ యజమానులు కార్మికులు శ్రీ టి. వి. ఎల్. ఎన్. పాత్రుడు అధ్యక్షతను సమావేశమై శ్రీ రామారావు శ్రీ జనార్దనరావు మరణానికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు. అలాగే తారకా పబ్లిసిటీస్ ఆర్టిస్టులు, సిబ్బంది వారి కార్యాలయంలో శ్రీ ప్రసాదరావు అధ్యక్షతను సమావేశమై సంతాప తీర్మానం చేశారు.

శ్రీ తులసి సుబ్బారావు మృతి

అంబాజీపేట, అక్టోబరు 31: రిటైర్డు జిల్లా కమర్షియల్ టాక్సు ఆఫీసరు కొత్తపేట తాలూకా మోరంబాబా భక్త సమాజ కార్యదర్శి శ్రీ తులసి సుబ్బారావు 76 ఏట కొత్తపేటలోని తమ స్వగృహంలో పరమపదించారు. వీరికి ఎనమండుగురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు గలరు.

కీ॥ శే॥ కాకి ప్రభాకరరావు

రాజమండ్రి, నవంబరు 1 : ఈ పట్టణంలోని బట్టల వర్తకులు శ్రీ కాకి ప్రభాకరరావు చాల కాలం అస్వస్థులుగా ఉంటూ నిన్న రాత్రి స్వగృహంలో చనిపోయారు. వయస్సు 63. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. ఆయన మృతికి విచార సూచకంగా బట్టల దుకాణాలు ఈ ఉదయం మూసివేశారు. (స్వ. వి.)

హరిజన సంక్షేమ కార్యక్రమాలు

కేంద్రసేవక్ సంఘ కార్యదర్శి పశ్చిమ గోదావరిలో పర్యటన

అడవిపల్లిగూడెం, అక్టోబరు 30 : అఖిల భారత హరిజన సేవక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జీవన్‌లాల్ జయరామ్‌దాస్ దక్షిణ రాష్ట్రాల పర్యటన సందర్భములో పశ్చిమ గోదావరిజిల్లా విచ్చేశారు. ఆయనతో తమిళనాడు హరిజన సేవక సంఘాధ్యక్షులు శ్రీ యల్. యన్. గోపాలస్వామి ఉన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా హరిజన సేవక్ సంఘాధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు, జిల్లా హరిజన కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ తాడేపల్లి మునిలయ్య, తాలూకా హరిజన సేవక సంఘాధ్యక్షులు శ్రీ వెలగల దాని రెడ్డి, అల్లం మాణిక్యాలరావు, యం. సూర్యనారాయణ, భూషి శేషాచలం ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా హరిజన సేవక్ సంఘం నిర్వహిస్తున్న హాస్టల్ సందర్శించి, అచటి బాలురకు సందేశ మిచ్చారు. హాస్టలు నిర్వహించడానికి కారణం హరిజనులకు తిండి పెట్టి చదువు చెప్పించి ఉద్యోగాలు చూపించడమే కాదన్నారు. సాంఘిక సమానత్వం సాధించడములో మీరు అగ్రగణ్యులగుట కావడం గర్వకారణమన్నారు. ఆ ఆశయ సిద్ధియే హరిజనోద్ధరణ అస్పృశ్యతా నివారణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తర్వాత యాగర్లపల్లి హరిజన వాడలో ఒకానొక సభ జరిగినది. శ్రీ జీవన్‌లాల్ జయరామ్‌దాస్ హరిజనుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముదునూరుపాడు గ్రామంలో జరిగిన సభలో కూడ ప్రసంగించారు.

యాగర్లపల్లి హరిజనులకు భజన సామగ్రి నిమిత్తం రూ. 100 లు తాళ్లమూడి మూరుపాడు హరిజనులకు పెట్రోమాక్సు లైట్ నిమిత్తం రు. 50 లు జీవన్‌లాల్ బహూకరించారు. తాడేపల్లిగూడెం హరిజన హాస్టలు విద్యార్థులకు నీళ్లాలు నిమిత్తం రు. 20 లు శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారు ఇచ్చారు.

పిప్పరలో శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు గారి ఇంటివద్ద భోజనములు అయిన తర్వాత జిల్లా కార్యకర్తలు, సమావేశం జరిగింది. హరిజనోద్ధరణ అస్పృశ్యతా నివారణ కార్యక్రమాల నిర్వహణ, హరిజన సేవక సంఘాల కార్యక్రమములపై చర్చలు జరిగినవి. ఇవ్వటినుంచి విజయవాడ వెళ్లారు. (స్వ. వి.)

రాజమండ్రిలో బంగారు వర్తకుల హర్తాళ్

రాజమండ్రి, నవంబరు 1 : తమసంఘం నిర్ణయాన్ని పురస్కరించుకొని ఈ పట్టణంలోని బంగారు వర్తకులు ఐదు రోజులుగా సాగించదలచిన హర్తాల్ ఇవాళ ప్రారంభించారు.

స్వర్ణ నియంత్రణ ఉత్తర్వులను రద్దు చేయాలని వారి కోర్కె. (స్వ. వి.)

బందరు బజారుల అభివృద్ధి పథకం

ఆర్థిక సహాయానికి రాష్ట్రప్రభుత్వం సమ్మతి

బందరు, అక్టోబరు 31 : బందరు బజారుల అభివృద్ధికి లక్ష రూపాయల అప్పు మంజూరు కోరుతూ పురపాలక సంఘం చేసుకున్న అభ్యర్థనపై ఈ సంవత్సరం 1964-65 సంవత్సరంలో పరిశీలించబడుతుందని, అంతేగా ఇందుకు సంబంధించిన అంచనాలు, ప్లానులు తయారుచేసి సిద్ధం చేయమని ప్రభుత్వం నుండి లేఖ వచ్చింది. దీనిమీద అంచనాలు— ప్లానులు తయారుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

బందరులో స్టేడియం నిర్మించుటకు దరఖాస్తు సంపుకోవలసినదిగా జిల్లా కలెక్టరు పురపాలక సంఘానికి తెలియజేసిన లేఖపై, నిర్మాణానికి ప్రభుత్వ మిచ్చే రు 25 వేలు గాక అదనంగా రు 60 వేలు పురపాలక సంఘం భరించే స్థితిలో లేదని కలెక్టరుకు తెలియపరుచుకున్నారు.

ప్రధాన ఆసుపత్రి అభివృద్ధికి గాను ఆసుపత్రి ముందు రోడ్డు మూసివేసేందుకు పురపాలక సంఘం తీర్మానం సూచనపై, పట్టణ బృహత్తర ప్రణాళిక ప్రకారం ఆ రోడ్డు తిన్నని బాటగా నున్నందున మూసివేసేందుకు వీల్లేదని లవర్ స్ట్రీనింగ్ డైరక్టరు నుండి లేఖ చేరింది.

పట్టణంలోని వీధి విద్యుదీపాల నిర్వహణ తిరిగి మునిసిపాలిటికి అప్పగించమని చేసుకున్న విన్నపాన్ని, అంగీకరించుటకు వీలులేదని, విద్యుచ్ఛక్తి బోర్డు కార్యదర్శి నుండి జవాబు వచ్చింది.

ఛైర్మన్ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను పురపాలక సంఘంవారు ఐక్యరాజ్య సమితి దినోత్సవం జరిపారు.

బందరు ప్రభుత్వ హైయ్యర్ సెకండరీ పాఠశాలను జిల్లా పరిషత్తులో చేర్చరాదని ప్రభుత్వానికి మహజర్లు, టెలిగ్రాంలు పంపి, సాంఘిక సంక్షేమ మంత్రికి స్వయంగా విన్న వించుకున్నప్పుడు ఈ విషయంలో విన్నవములోని సూచనలు అమలు చేస్తామని హామీ ఇవ్వటం జరిగినా, ప్రస్తుతం ఈ పాఠశాలతో జరిగే ఉత్తరాలను బట్టి పరిషత్తులో విలీనమయినట్లే అధికారులు గుర్తించుతున్నారని, బస్తీ ఏరియాలోని పాఠశాలలు ఆయా మునిసిపాలిటీలకు అప్పగించటం సమంజసమని అందుకు సంబంధించిన ఉన్నతాధికారులు, మంత్రి ఈ విషయము పునరాలోచించి తగు నిర్ణయం చేయమని విద్యార్థుల సంరక్షకుల సంఘ ఉపాధ్యక్షులు, జిల్లా హరిజన సేవా సంఘం నిర్వాహకులు శ్రీ లంకపల్లి వెంకట్రామయ్య ప్రకటించారు.

వివాహాలు

హైదరాబాద్, అక్టోబరు 31 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేటు శ్రీ కె. బి. కృష్ణమూర్తి నిన్న తమ కుమార్తె చి. సౌ. వాణీశ్వరిని రాజమండ్రి న్యాయవాది శ్రీ కె. ఎన్. ప్రభాకరశాస్త్రి కుమారుడు చి. వెంకట రమణయ్యకు ఇచ్చి, మంటపేటలోని తమ నివాస గృహములో వైభవముగా వివాహము చేశారు. సాయంత్రము అతిథి సత్కారము, అల్పాహారవిందు చేశారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, పదిమంది అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ప్రభృతులు వివాహానికి హాజరైనారు. వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీ విష్ణు వజల వేంకట హనుమంతరావు భవాళ ఉదయం తమ జ్యేష్ఠ పుత్రిక చి. సౌ. ఉమాదేవిని ఆకిరిపల్లి వాస్తవ్యులు శ్రీ దేవుల పల్లి రామశాస్త్రి (దేవుపల్లి విశ్వనాథగారి సోదరుడు) కుమారుడు, న్యూస్పేపర్ కళాశాల, లెక్చరర్ అయిన చి. పార్థసారథికి ఇచ్చి ఇవాళ శంకర మఠములో వివాహం చేశారు. శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రభృతులు పలువురు వధూవరులను ఆశీర్వదించారు.

* * *

మద్రాస్, నవంబరు 1 : ఉమ్మిడి పాండురంగయ్య తమ జ్యేష్ఠ కుమారుడు చి. శ్రీధర్‌కు, కుమార్తె వాస్తవ్యులు శ్రీ అతివి. రామచంద్రన్ ద్వితీయ కుమార్తె చి.

ఎవరి బెదరింపులకు లొంగిపోయేదీ లేదు

నెహ్రూ స్పష్టీకరణ: దేశాన్ని పటిష్టంచేసే కృషి కొనసాగించక తప్పదని హెచ్చరిక

జైపూర్, నవంబరు 2: ఈరోజు ఏ దేశం బెదరింపులకు లొంగిపోదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు స్పష్టం చేశారు.

మనదేశం ఈనాడు క్లిష్ట పరిస్థితులలో ఉన్నదని, ఎలాంటి అవాంతర పరిస్థితిని ఎదుర్కొనడానికైనా ప్రజలు సంసిద్ధం కావాలని ప్రధానమంత్రి హెచ్చరించారు.

ఫలానా దేశమని పేరుపెట్టి చెప్పకుండా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: ఎండయాత్ర చేస్తామన్న బెదిరింపులు నిత్యం మనకు అందుతున్నసంగతి యావత్తు ప్రపంచానికి తెలుసు. ఈ బెదిరింపులకు మనం లొంగిపోయేదిలేదని నేను స్పష్టం చేస్తున్నాను".

అఖిల భారత సహకార వారోత్సవాలను ప్రారంభిస్తూ ప్రధానమంత్రి ఈ విషయం ప్రస్తావించారు.

"మనం అందరితోనూ శాంతియుతంగాను, స్నేహంగాను ఉండాలని వాంఛిస్తున్నాం. అయితే శాంతి స్నేహాలను అరాధించనలసినవారు ధీరులేగాని తీరువులుకాదు" అని ఆయన పేర్కొన్నారు.

బలహీనమైన రాజ్యం ఎంత ఉదాత్తమైన ఆదర్శాలనైనా సరే అనుసరించలేదని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

"శాంతికి బలసంపదకు అవినాభావ సంబంధం కలదని తెలుసుకొనటం అవసరం. అందువల్ల శాంతిని సాధించాలన్నా దేశాన్ని అన్ని విధాల పటిష్టం చేసుకునే కార్యక్రమాలను కొనసాగించవలసి ఉంటుంది" అని కూడా వారు తెల్పారు.

దేశంలో సామ్యవాద సామాజిక వ్యవస్థను నిర్మాణం చేసుకునేందుకు "సహకార పద్ధతి"ని ఒక సాధనంగా వినియోగించుకోవలసిందని ప్రధానమంత్రి ప్రజలకు హితవు చెప్పారు.

"భారతదేశంలో సామ్యవాదవ్యవస్థని నెలకొల్పుకోవాలని మనం నిర్ణయించుకున్నాం. ఈ లక్ష్యసాధనకు సహకారవిధానం అత్యంత ప్రయోజనకరమైన మార్గమని నా అభిప్రాయం." అని శ్రీ నెహ్రూ తెల్పారు.

సంస్థానాధీశులు పరిపాలించిన కాలాన్ని ప్రస్తావించి ప్రధానమంత్రి ఇలా అన్నారు: "వారు పూర్వపుకాలానికి చెందినవారు. ఇప్పటి చరిత్రలోకి వెళ్లిపోయారు. భూస్వామ్య విధానం, కొంతవరకు పెట్టుబడిదారీ విధానం కూడా అలాగే అయ్యాయి మాజీ సంస్థానాధీశులంటేమా, భూస్వాములంటేకు వ్యక్తిగతంగా మనకు ద్వేషంలేదు. వారు ఏవిధానాని కైతే ప్రాతినిధ్యం వహించారో, ఆ విధానానికి మాత్రం తూపాదిందామల్లడుదన వ్యవస్థలో స్థానంలేదు." అని ప్రధానమంత్రి తెలియజేశారు.

ఈ వారు మనంబు కనుక అధికోత్పత్తిని పెంచటంతోపాటు, వేరొకవంక దానిని ప్రజలందరికీ సమంగా పంచిపెట్టటంకూడా అవసరమని శ్రీ నెహ్రూ చెప్పారు.

'భారతదేశాన్ని సౌభాగ్యవంతం చెయ్యాలని మనం ఆశిస్తున్నాం. కేవలం కొద్దిమంది చేతుల్లోపెట్టుబడిదారులను పడగొట్టటంద్వారా ఇది సాధ్యంకాదు. సంపదను వృద్ధిపరచుకున్నప్పుడే ఈ లక్ష్యం నెరవేరుతోంది. అయితే అంతటిలో మన బాధ్యత తీరిపోదు. మనం ఉత్పత్తిచేసిన సంపదను అందరికీ పంచిపెట్టాలి. వ్యవసాయ, పారిశ్రామికరంగాలు రెండిటిలోనూ ప్రజలు సహకారసంస్థలలో విరివిగా చేరినట్లయితే, దాదాపు ఆర్థికవ్యవస్థ స్వరూపమే మారిపోతుంది." అని కూడా ఆయన చెప్పారు.

సహకారవిధానం ఆర్థిక కారణాలవల్లనేకాక, సమాజం దృష్ట్యాకూడా ప్రయోజనకరమైనదట్టదని శ్రీ నెహ్రూ చెప్పారు. ప్రజలుదారిద్ర్యంతోపోరాటం సాగించడానికి తోడ్పడటంతోపాటు, వారిలోసమైక్యత భావాన్ని పెంపొందించడానికేగాక కూడా అది తోడ్పడుతుందన్నారు.

"కుటుంబాన్నే తీసుకోండి. అది ఒక చిన్న సహకారసంస్థ. దాని కార్యకలాపాలనే యావద్దేశానికి విస్తరింప జేయవచ్చు. ఏనాటికైనా యావత్ ప్రపంచం ఒక పెద్ద సహకార సంస్థగా రూపొందుతుందనటంలో సందేహం లేదు." అని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రాణంతీసిన ప్రదర్శనం

తిరువేంద్రంలో దుర్ఘటన

తిరువేంద్రం, నవంబరు 1: హోమ్ గార్డుల దినోత్సవంలో భాగంగా నేటి సాయంత్రం ఇక్కడ నిర్వహించిన అగ్నిప్రమాద నివారణ ప్రదర్శనం విషాదాంతం అయింది. స్థానిక అగ్నిమాపకశాఖ ఉద్యోగి ఒకరు ఈ ప్రదర్శనలో కాలిపోయి దుర్మరణం పాలయ్యారు.

గాయపడిన మరొక ఉద్యోగిని ఆస్పత్రిలో చేర్చారు.

శత్రువులు వేసిన బాంబులు మూలంగా ఇల్లు తగులబడుతున్నప్పుడు అందులో ఉన్న మనిషిని హోమ్‌గార్డులు ఎలా రక్షిస్తారో చూపేందుకు చంద్రశేఖరన్ నాయర్ స్టేడియంలో ఈ ప్రదర్శనకు ఏర్పాటుచేశారు.

బాంబుల ప్రయోగాన్ని సూచించేందుకు రెండు టపాకాయలు ప్రేల్చిన తరువాత "ఇంటికి" ఒకవైపు నుంచి నిప్పు అంటించారు. చూస్తూఉండగానే అ పూరికొంప యావత్తూ తగులబడిపోవటం అందులో ఉన్న మనిషి తప్పించుకుని బయటపడలేక పోవటం జరిగింది. హోమ్‌గార్డులు "రక్షించి"వలసిన వ్యక్తి అతడే.

మంటలను ఆర్పడానికి అగ్నిమాపకదళం చేసిన ప్రయత్నాలవల్ల ప్రయోజనం లేకపోయింది.

ఈ భయంకరమైన సంఘటన తెలికించిన వారిలో రాష్ట్ర ప్రజారోగ్యశాఖ మంత్రి శ్రీ ఎం. పి. గోవిందనాయర్ కూడా ఒకరు.

హోమ్‌గార్డుల దినోత్సవ సందర్భంగా అంతకుముందు జరిగిన సభకు శ్రీ నాయర్ అధ్యక్షత వహించారు.

విశాఖజిల్లాలో 800 చెరువులకు గండ్లు

రు 5 లక్షలు నష్టం కలిగినట్లు అంచనా

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, నవం 1: ఇటీవల కురిసిన కుంభవృష్టి మూలంగా ఈ జిల్లాలో చిన్న నీటివనరులకు గండ్లు పడి సుమారు రు 5 లక్షలు నష్టం సంభవించిందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

కొత్తగా అందిన సమాచారాన్నిబట్టి 800 లకుపైగా చెరువులు కట్టలు తెంచుకున్నాయనీ, గంటోవాడనమితి ప్రాంతంలోనే 200 లకు పైగా చెరువులకు గండ్లు పడ్డాయనీ తెలుస్తోంది.

గండ్లను మరమ్మతు చేయడానికి రు 5 లక్షలు ఖర్చు చేయవలసివస్తుందనీ, అందుబాటులో లేని ప్రాంతాలనుంచి చెరువులకు గండ్లు పడిపోట్లు ఇంకా వార్తలు వస్తూనే ఉన్నాయనీ జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ బేగ్ చెప్పారు.

ఈ చిన్ననీటివనరులను వెంటనే పునరుద్ధరించకపోతే పిచ్చేవీడు వంటలకూడా దెబ్బతినిపోయే ప్రమాదం కనిపిస్తోంది. రబీదారులకు కలిగిన నష్టమే సుమారు రు 1 లక్షా 10 వేలవరకూ ఉంటుందనీ అంచనా.

విమాన ప్రమాదం విచారణ

మద్రాస్, నవంబరు 2: ఆగ్రాదగ్గరన సెప్టెంబరు 11 న సంభవించిన వైకౌంటు విమాన ప్రమాదం గూర్చి భారత ప్రభుత్వము నియమించిన విచారణ సంఘం నవంబరు 4 నుండి రెండురోజులు ఇక్కడ సమావేశం కానున్నది. విచారణ సంఘం అధ్యక్షుడు, పంజాబ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. డి. భోస్లా, పౌర విమాన శాఖ డిప్యూటీ సెక్రెటరు జనరలు శ్రీ జి. సి. ఆర్యా, ఎయిర్ ఇండియా అసిస్టెంట్ శ్రీ యన్. డి. ఎనిల్ కార్యదర్శి శ్రీ ఆర్. డి. జె. షెట్టి కూడా వారితో వచ్చారు.

కేంద్రప్రభుత్వ ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి డా॥ కె. ఎల్. రావు అధ్యక్షతన అక్టోబర్ 31 న ఢిల్లీలో జమ్మూ, కాశ్మీర్ పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ ప్రతినిధులు సమావేశం ఉత్తర ప్రాంతీయ విద్యుచ్ఛక్తి మండలిని నెలకొల్పడానికి నిశ్చయించుకున్నారు. ఈ చిత్రంలో ఎడమ వరుస ముందునుంచి మూడవవారు డా॥ కె. ఎల్. రావు

ఇంగ్లీష్‌కొనసాగింపు సమైక్యతకు చేటు

రాజస్థాన్ హిందీప్రచార సమితి తీర్మానం

జైపూర్, నవంబరు 1: నిరవధికంగా ఇంగ్లీష్‌ను సహ అధికారభాషగా ఉంచటానికి చేసుకున్న నిర్ణయం దేశ సమైక్యత, ప్రాదేశిక సమగ్రతకు, విద్యా వ్యాప్తికి అవరోధం కల్గిస్తున్నదని నేడిచట శ్రీసేఠ్ గోవిందదాస్ ఎం. పి. అధ్యక్షతన ఏర్పాటైన సమావేశం ఒక తీర్మానం చేసింది.

సమావేశాన్ని రాజస్థాన్ రాష్ట్రభాషా ప్రచారసమితి ఏర్పాటుచేసింది. రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ ప్రతినిధులు పాల్గొన్నారు.

హిందీమాట్లాడని ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు, ప్రజలు రాష్ట్ర కార్యకలాపాలకు ప్రాంతీయభాషలను, అంతరాష్ట్ర వ్యవహారాలకు, కేంద్రంలో జరిపే వ్యవహారాలకు హిందీని వినియోగించాలని సమావేశం కోరింది.

జెం అవినీతి హయాంపై పోరు పరిసమాప్తం

దక్షిణవియత్నామ్ కొత్తపాలకుల ప్రకటన: 6 అంశాలవిధానం వెల్లడి

సింగపూర్, నవంబరు 2: అవినీతి పూరితమైన అధ్యక్షుడు జెంహయాంపై పోరాటం పరిసమాప్తమైందనీ, ప్రజలంతా ప్రశాంతంగా వుండి, కమ్యూనిస్టులమా, వెనుకటి ప్రభుత్వ అనుకూలురా దూరంగా వుండాలనీ దక్షిణ వియత్నాంనూతనసైనికవర్గంవేడుప్రకటించింది

విప్లవ సేనానులమండలి ప్రస్తుతానికి బీభత్సాన్ని పాలిస్తుంది. సైన్యం అధ్యక్షుడు గోదిన్‌దిబ్ పదవిలోట్టి అయిన ప్రయత్నాన్ని భగ్నంచేసింది. అయిన స్థానే మరొకరిని అధ్యక్షుడిగా నియమించటం జరగదు. అని తిరుగుబాటు నాయకుడు జనరల్ మిన్ ఒక ప్రకటన చేసి ట్లు సైగాన్ రేడియో ప్రసారం చేసింది.

'నిన్నటి ప్రజా సైనికమండలి' పేరిట మరొక ప్రకటన చేయబడింది నీ, రాజ్యాంగం రద్దుచేయబడినట్లూ, పార్లమెంటు బర్తరఫ్ చేయబడినట్లూ ఆ ప్రకటనలో వున్నదనికూడా సైగాన్ రేడియో చెప్పడంచింది.

ఈ మండలి 6 అంశాలతోకూడిన విధానం ప్రకటించింది. ఆ అంశాలు: 1. కమ్యూనిస్టులపై పోరాటం, 2. ఇరుగుపొరుగుదేశాలతో దౌత్యసంబంధాలు పెట్టుకోవటం. 3. అన్ని రాజకీయపార్టీలనూ స్వేచ్ఛగా వ్యవహరించనివ్వటం, 4. మతస్వాతంత్ర్యం మంజూరుచేయటం, 5. కమ్యూనిస్టేతర రాజకీయ ఖైదీలందరినీ విడిచిపెట్టటం 6. పత్రికా స్వాతంత్ర్యం అనుమతించటం.

నిర్మాణాత్మకమైన సమర్పలు చేసేవారికి తగు ప్రతిఫలం ముడుతుందనికూడా ఈ ప్రకటనలో వుంది.

మాజీ అధ్యక్షుని సోదరుడు నూ నాయుకత్వానవుండిన ప్రజాతంత్ర యువజనోద్యమం కొత్త పాలకవర్గాన్ని సమర్థిస్తామని మాట ఇచ్చిందిట.

నూ ఈ ఉద్యమాన్ని తన స్వార్థానికి వినియోగించుకున్నదనీ, అధ్యక్షపదవిని అధిష్ఠించటానికి ఆయత్తమవుతున్న ఆశ పరుడూ, దుర్మార్గుడూనని ఉద్యమ నాయకులు నిరసించారట.

ఆదనపు శిస్తురద్దు

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ తీర్మానం

హైదరాబాద్, అక్టోబర్ 31: కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ సమితి అక్టోబరు 28 నుండి ఇక్కడ సమావేశమై రాష్ట్రంలో అదనపు శిస్తు విధింపును ఉపసంహరింపజేయడానికి పోరాటం సాగించాలని నిశ్చయించింది.

జనవరి నాటికి ప్రభుత్వము అదనపు శిస్తును ఉపసంహరించి, బంజరు భూములను భూమిలేని వారికి పంచిపెట్ట నిరాకరిస్తే అత్యవసర పరిస్థితి ఏర్పడుటకు పూర్వము ఏర్పడిన కార్యాచరణసంఘాలను పునరుద్ధరించాలని తీర్మానము కోరుతున్నది.

మరొక తీర్మానముద్వారా జవానులకు భూములు పంపిణీని, వ్యవసాయ కూలీలకు ఇచ్చే రాయితీలతో ముడిపెట్టకుండా ధనిక భూస్వాములనుండి తీసుకుని జవానులకు భూములు పంచి పెట్టాలని సమితి కోరింది.

మద్య నిషేధమును పూర్తిగా రద్దుచేస్తే ప్రభుత్వానికి అదనముగా ఆదాయం లభించగలదని సూచించారు. నీరాదుకాణాల వేలం ద్వారా రు 2 కోట్లు వచ్చినందున మద్యనిషేధాన్ని రద్దుచేస్తే పదికోట్ల వరకు రావచ్చునని చెప్పి తెలంగాణాకు మద్య నిషేధము విస్తరింప జేయాలని నిశ్చయించినందుకు విచారం ప్రకటించారు.

సమితి ఆర్థిక చిక్కులు

అభివృద్ధిపనులకు అడ్డు రారాదని భారత్ విన్నపం

సమితికార్యాలయం, నవంబరు 1: సమితి శాంతి సంరక్షణ కార్యకలాపాలవల్ల తనకు ఎదురైన ఆర్థికచిక్కులు మూలంగా ప్రపంచంలో జీవనప్రమాణాలను పెంపొందించే తన కృషిని విన్నరించరాదని భారతదేశం నేడు కోరింది.

సమితి ఆదాయవ్యయవ్యవహారాల సంఘ సమావేశంలో 1963-64 బడ్జెట్‌పై మాట్లాడుతూ భారత శాశ్వతప్రతినిధి బి. ఎన్. చక్రవర్తి ఇంకా ఇట్లా అన్నారు. సమితిమీద శాంతిరక్షణ బాధ్యతలు ఇంకా పెరుగుతాయనే మా అభిప్రాయం ఈ కార్యకలాపాలవల్ల ఇప్పటికే ఆర్థికచిక్కులు ఏర్పడ్డాయి. ఆర్థిక సాంఘికఅభివృద్ధికి సమితి బడ్జెట్‌లో స్వల్పమొత్తాలుకూడా కేటాయించటం సాధ్యంకాదు.

మనం అభివృద్ధి దశాబ్దంలో వున్నాము. కాని అభివృద్ధి కార్యకలాపాలకు అధికంగా పైకంగా కేటాయించటానికి బదులు నిలబడగలగటానికే ప్రయత్నించటంలో తృప్తి పడవలసి వస్తోంది. సదుద్దేశాలు వున్నంతమాత్రాన చాలదు. ఒక సాహసోపేతమైన నూతన ప్రపంచం ఏర్పడగలదనే ఆశలు రేకెత్తించిన ఈ అభివృద్ధి దశాబ్దం నుంచి ప్రపంచప్రజలు ఎంతగ ఆశిస్తున్నారు.

వారి ఆశలు నిరాకరాదు. ప్రతిదేశము సమితికి ఇంతోధికంగా తోడ్పడాలి. సమితి సాధనసంపద అంతా బహు జాగ్రత్తగా, అత్యంత ప్రయోజనకరంగా వినియోగింపబడాలి. సమితి ఖర్చులు సాధ్యమైనంతవరకూ తగ్గించటానికి ప్రతిదేశమూ తోడ్పడాలి.

భారతదేశం ఢిల్లీలో సమితి సంస్థలకు ఒకభవనాన్ని కట్టించి తక్కువ అద్దెకు ఆభవనాన్ని వాటికి ఇవ్వాలని సూచించింది. బాగా అభివృద్ధిచెందిన దేశాలే, అక్కడక్కడగల సమితి సంస్థలకు ఈ సదుపాయం ఇవ్వటంలేదు. అదికూడా ఆప్రకారంచేస్తే సమితికి ఎంతో ఆదాయం వుంటుంది.

మైసూర్‌లో తెలుగు పత్రికల అమ్మకం వృద్ధి

బెంగుళూరు, నవంబరు 1: 1957 లో కన్నడ దినపత్రికల అమ్మకం, 6.9 శాతం తగ్గినప్పుడు 1962 లో అది 173 వేలకు పెరిగింది. ఇతర దక్షిణాదిభాషల వార్తాపత్రికల అమ్మకాలలోగూడా అభివృద్ధి కనిపించింది. తెలుగు 11.4 శాతము తమిళము 9.2 శాతము; మళయాళము 9.2 శాతము.

1962 ఆఖరున మైసూర్‌లో మొత్తం 37 దినపత్రికలు ఉన్నాయి.

నేపాల్ అభివృద్ధికి భారత్ విస్తృతసహాయం

105 ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభం: రహదారుల విస్తరణకు భారీ కార్యక్రమం

ఖట్మాండూ, నవంబరు 2: భారతదేశం, నేపాల్‌లోని 105 అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేస్తూ నిర్మాణం సాగిస్తున్నది. భారత సహాయానికి సంబంధించిన 24 ప్రధాన శీర్షికల క్రింద ఈ సహాయం జరుగుతున్నది.

నేపాల్ ఆర్థికాభివృద్ధికి భారతదేశం యిప్పుడు హామీయిచ్చిన సహాయం దాదాపు 2940 లక్షలదాకా ఉంది.

త్రిభువన్‌రాజ్ పథ్ లాంటి భారత-నేపాల్ రహదారి యిదివరకే పూర్తి అయిన ప్రాజెక్టులం ఖర్చు యీ మొత్తంలో చేరలేదు. ఇంతవరకు యీ రాజపథ నిర్మాణానికి నిర్వహణకు రు 440 లక్షలు ఖర్చు అయింది.

ఖట్మాండూ విమానాశ్రయ నిర్మాణానికి వెచ్చించిన 44 లక్షల భారతరూపాయలు గూడా యిందులో చేరిపుండలేదు. ఇంకా నిర్మాణం పూర్తి అయిన యితర ప్రాజెక్టుల కింద కోటిరూపాయలపైగా వ్యయమైంది.

పశ్చిమ నేపాల్‌లో భేరవ, పోఖారాలమధ్య 130 మైళ్ల నడివగల కొండరోడ్డును నిర్మించటానికి భారతదేశం యిప్పుడు కొత్తగా వాగ్దానం చేసింది.

త్రిశూలీ జలవిద్యుత్ ప్రాజెక్టు వ్యయాన్ని గూడా రు 9 కోట్లకు పెంచింది.

నేపాల్ రహదారులలో చాలభాగం భారతదేశమే నిర్మిస్తున్నది.

అన్ని ఋతువుల్లోను ఉపయోగించటానికి అనువైన పద్ధతిలో తొమ్మిది విమానాశ్రయాలను నిర్మించటానికి రు 93 లక్షలు మంజూరు చేయబడ్డది.

8% ప్రావిడెంటు ఫండ్ రేటు

అన్ని పరిశ్రమలకు వర్తింపజేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 1: అన్ని పరిశ్రమలకు ప్రావిడెంటుఫండ్ రేటును తక్షణం 8 శాతానికి పెంచాలని ఇంతవరకు ప్రావిడెంటు ఫండ్ చట్టాన్ని వర్తింపజేయని పరిశ్రమలన్నిటికీ దానిని విస్తరించాలని భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యవర్గం కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సమావేశం రెండు రోజులు జరిగింది. నేటితో పూర్తి అయినది.

భరత విషయమై కార్యవర్గం ఒకతీర్మానం చేసింది. శాశ్వత ప్రాతిపదికపై సరసధరల అంగళ్ళను స్థాపించేగానాన్ని పెంచాలని కార్యవర్గం కేంద్రాన్ని కోరింది. నిత్య జీవితావసర వస్తువులను ఈ అంగళ్ళు సబ్సిడీ ధరలకు అమ్మేలాగున చూడాలనికూడా వారు కోరారు.

గృహనిర్మాణ ప్రాజెక్టుల అభివృద్ధి వేగాన్ని పెంచవలసిందిగా కార్యవర్గంవారు కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

1965 లో భారత్‌లో ప్రపంచ మహాసభను జరుపవలసిందిగా స్వేచ్ఛాకార్మిక సంఘాల అంతర్జాతీయ సమాఖ్యను ఆహ్వానించే అధికారాన్ని శ్రీ జి. డి. అంబేకర్‌కు యిచ్చారు.

సమావేశానంతరం ఒక ప్రకటన వెలువడింది. ఈ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసులో మొత్తం 18,51,600 మంది సభ్యులున్నట్టు ప్రకటన తెల్పింది.

రాజధానిలో రాష్ట్రావతరణోత్సవం

రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవం 2: "ఆంధ్రప్రదేశ్ అవతరించి జరిగి ఏడు సంవత్సరాలు జరిగిపోయింది. ఇప్పటికి మనము రాష్ట్రాభివృద్ధికై ఎన్నో పథకాలను సృష్టించుకున్నాం. వాటిలో కొన్నింటిని సాధించుకో గలిగాము. మిగిలిన పథకాలకొరకు కృషిచేస్తున్నాము. మనము ఇంకా ఎంతో అభివృద్ధిలోకి రావాలి. భాషాభిమాన ప్రాంతాలుగావున్న ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలు ఏకమైనాయి. వెనుకబడిన తెలంగాణాప్రాంతాన్ని ఆంధ్రలో కలుపుకోవాలన్న మన ఆశయము నెరవేరింది. రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వము చాలా కృషిచేస్తున్నది." అని ఆంధ్రప్రదేశ్ అవతరణ సప్తమ వార్షికోత్సవము సందర్భమున రవీంద్ర భారతిలో ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభిస్తూ నిన్న సాయంత్రము రాష్ట్రార్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అన్నారు.

రవీంద్ర భారతి కార్యనిర్వాహక సంఘంవారి అధ్యర్యాన ఏర్పాటైన ఈ కార్యక్రమాలు కుమారి యల్. విజయకుమారి భరతనాట్య ప్రదర్శనంతో ప్రారంభమైనవి. ఈ కార్యక్రమాలు ఇంకా మూడు రోజులపాటు జరుగుతాయి.

రెండు గంటలకుపైగా జరిగిన ఈ భరతనాట్య ప్రదర్శనను ఆంధ్రశాసన పరిషత్ అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు మంత్రులు డా. యం. చెన్నారెడ్డి; ఎ. జలరామరెడ్డి, డా. లక్ష్మీనరసయ్య, యం. ఆర్. అప్పారావుకూడా హాజరైనారు.

బి. ఆర్. భగత్‌కు అదనపు శాఖ

న్యూఢిల్లీ, నవంబర్ 1: ప్రణాళికాశాఖ సహాయమంత్రి శ్రీ బరిలాంభగర్, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని సమన్వయ విభాగాన్ని గూడా నిర్వహిస్తారని నేడిక్కడ ఒక ప్రకటన జరిగింది.

చైనాకు కృశ్చేవ్ మద్దతు: తర్వాత 'ప్లేటు మార్పు'

—పీపుల్స్ డెయిలీ కథనం

పెకింగ్, నవంబరు 2: క్రిందటి అక్టోబర్‌లో చైనా, భారత్ మధ్య తీవ్రసంఘర్షణకు కొద్దికాలం ముందు సోవియెట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ చైనా వైఖరిని సమర్థిస్తున్నట్లు వర్తమానం పంపినారని, కాని అనంతరం తన వైఖరి మార్చుకొని భారత్‌ను తిరిగి సమర్థించారని చైనా నేడు ఆరోపించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీపత్రిక "పీపుల్స్ డెయిలీ" సుదీర్ఘ సంపాదకీయంలో పై ఆరోపణ వున్నది.

క్యూబా విషయమై ఒత్తిడి వచ్చేసరికి సోవియెట్ నాయకుడు చైనాను పూటపూటకో సమర్థించినారని, క్యూబాలో వేడి చల్లారేసరికి వైఖరికూడా మార్చుకొన్నారని ఆ సంపాదకీయం పేర్కొన్నది.

మొదట 1959 లో చైనా — భారత్‌ల మధ్య సంఘర్షణ జరిగినప్పుడు చైనా—రష్యాల మధ్య నడచిన ఉత్తరప్రత్యుత్తరాలు మున్నగు వాటిలో ఇంతవరకు ఖైటవని కొన్ని విషయాలనుకూడా సంపాదకీయం బైటపెట్టింది.

1960 జూన్‌లో రుమేనియా కమ్యూనిస్టుమహాసభలో శ్రీ కృశ్చేవ్ ప్రసంగిస్తూ "యుద్ధమంటే ఏమిటో తెలుసుకోండి. కొందరు భారతీయులు మరణించారు. అంటే భారత్‌పై చైనా దాడిచేసిందన్నమాట" అని పేర్కొన్నట్లు తెలియజేసింది.

సరిహద్దు ఏదీ అన్న విషయం తనకు ప్రధానంకాదని కూడా ఆయన అన్నారట.

ఆ వ్యాఖ్యలు అసంబద్ధమని సోవియెట్ ప్రజలుకాని, ఇతర కమ్యూనిస్టు రాజ్యాల ప్రజలుకాని వాటిని సహించజాలవని 'పీపుల్స్ డెయిలీ" పేర్కొన్నది.

అందులో ఇంకా యిలా వున్నది.

చైనాకు ఇతర ఆసియా ఆఫ్రికాఖండాలకు మధ్య పొరుపులు తేవడానికి, సామ్రాజ్యవాదంపై పోరాటంనుంచి ఆసియా—ఆఫ్రికా ప్రజల దృష్టిని మరల్చడానికి, అమెరికా సామ్రాజ్యవాదుల సమరధోరణిని కప్పిపుచ్చేందుకు భారత్—చైనా సరిహద్దు పరిస్థితిపై సోవియట్ నాయకులు తేలికపాటి నొదలుచేస్తున్నారు.

"భారత్‌కు ఆర్థిక, సాంకేతిక, సైనిక సహాయం అందజెయ్యడంలో అమెరికాను రష్యా మించేస్తున్నది; ఆసియా ఆఫ్రికా రాజ్యాల మధ్యవర్తిత్వాన్నికూడా వదనివ్వడం లేదు.

అమెరికా సామ్రాజ్యవాదుల, సోవియెట్ నాయకుల సహాయంతో, మద్దతుతో భారత్ కొత్తగా మరొక సరిహద్దు సంఘర్షణను రేకెత్తించవచ్చు."

మంత్రులకోసం విమానం

కొనాలని ఆంధ్రప్రభుత్వం ఆలోచన

హైదరాబాద్, నవంబరు 2: మంత్రులు, ఉన్నత ఉద్యోగులు ఉపయోగించుకోవడము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రు 2½ లక్షలతో అయిదుగురు కూర్చొనుటకు వీలైన విమానమును కొనదలచింది.

ఈ విమానమును వ్యాపారనిమిత్తం నడుపుతారని మైలుకు రూపాయి చార్జి వుండగలదని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు తెలిపారు.

బాధగా అసహ్యంగా ఉండే తామరనుంచి బయటపడండి!

తామర వుండేచోట అమృతాంజన్‌వారి డెర్మల్ ఆయింట్‌మెంట్‌ని మర్దించి త్వరగా ఉపశమనం పొందండి. తామర కరయంకరమైన అంటువ్యాధి. తామర కల్గినవారు పనుపయోగించే ఉప్పైన, తుండు గుడ్డ, నట్టు మొదలైనవి విడిగా వుంచుకోవాలి. ఎక్కడైనా తామర వుందని తోస్తే వెంటనే అమృతాంజన్‌వారి డెర్మల్ తైలాన్ని మర్దించండి.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి డెర్మల్ తైలాన్ని పానిన కాళ్ళకూ, గజ్జి, దురదలకు కూడా వాడవచ్చు.

అమృతాంజన్ లిమిటెడ్ వారి డెర్మల్ ఆయింట్‌మెంట్

అమృతాంజన్ లిమిటెడ్

14/15, అబ్బే వర్తి రోడ్డు, మద్రాసు-4

బొంబాయి-1, కలకత్తా-1, న్యూ ఢిల్లీ-1

JWT/AM/D/2343

ఆకలి యందగించడం

ఆరోగ్యమంటే దేహ శోభేకాదు. కొంచెంగా జ్వరం పెడతాన్న సుదిలుడు. పిల్లలలో లివర్, స్ప్లీన్ వ్యాధి సూచనలు కావచ్చు. వెంటనే జమ్మివారి సంపా తీసుకోండి.

జమ్మివారి లివర్‌క్యూర్

పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

వ్యాధి లక్షణాలను ఆదిలోనే గుర్తించండి:

ఆకలి మందగించడం — ఆజీర్ణం — విరామగా ఎక్కువగుండడం — కొంచెంగా జ్వరం — పొట్ట పెరగడం — కుళ్ళరంగుగా లేదా తెల్లగా విరేచనం.

జమ్మివారి దాక్షణ్ణ ముఖ్యమైన పట్టణాలకు త్వరగా నిలా వస్తాయి. వివరాలకు వ్రాయండి:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

కోర్ ఆఫీసు: మద్రాసు-4.

బ్రాంచీలు: బొంబాయి-4 — బెంగుళూరు-2 — కలకత్తా-7 — ఢిల్లీ-6 — కుంభకోణం — లక్నో-1 — నాగపూరు-1 — పాట్నా-4 — తిరువనంతపురం-2 — విజయవాడ-3 — విజయనగరం.

JW-42-TE

For Lasting Remembrance

CARAVAN

ADVERTISING GIFTS

PEN STANDS • PEN HOLDERS • PENS & BALL PENS PRESENTATION SETS & OTHER STATIONERY NOVELTIES



GIFTS TO SUIT ALL POCKETS

Free EMBOSSING OR SCREEN PRINTING ACCORDING TO YOUR REQUIREMENTS.

WANTED EXPERIENCED AGENTS ON COMMISSION BASIS.

MOTIRAM HARKRISHINLAL

223, CUTLERY BAZAR, BOMBAY-3.

PHONE: 323551.

మహారాష్ట్రమంత్రుల సంఖ్య తగ్గింపు

—ముఖ్యమంత్రికి క్లిష్టపరిస్థితి

బొంబాయి, నవంబర్ 2: కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆదేశంమేరకు మంత్రుల సంఖ్యను తగ్గించడానికి సిద్ధపడని కారణాన మహారాష్ట్రంలో కొత్త రాజకీయ పరిణామాలు సంభవమని అధిష్ఠానవర్గాలు భావిస్తున్నవి. తన వారనకు కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఆమోదించనపక్షంలో ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ తన పదవికి రాజీనామా చేయడంకూడా సంభవం కావచ్చునట.

మంత్రుల సంఖ్యను తగ్గించినప్పుడు కొత్త సమస్యలు, కొత్తముఠాలు తలెత్తగలవు కనుక ఏ మంత్రులను తగ్గించవలసి వుంటుందో వారిపేర్లను కాంగ్రెసు అధిష్ఠానవర్గం సూచించినప్పుడు, తాను వారిలో చేర్చిన అదులు పరచగలనని శ్రీకన్నంవారో నాదిస్తున్నారని చెబుతున్నారు. అయితే తాము సూచించిన సూత్రాలు ప్రకారం మంత్రులను తగ్గించవలసిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని అధిష్ఠానవర్గం సమాధానమిచ్చిందట. తాను ఇలాచేస్తే ప్పుడు పార్టీలో పరిస్థితులు తలకిందులుగా మారగలవని, నానినితాను చక్కబరచలేనని శ్రీ కన్నంవార్ భావిస్తున్నారు.

తన వారనను రక్షణమ

పర్ధమాన దేశాలకు విద్యాసహాయం

భారీ కార్యక్రమం నిర్వహించాలని యునెస్కోకు భారత్ సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 31: అభివృద్ధి చెందుతున్న దేశాలు విద్యా రంగానికి సంబంధించిన సహాయాన్ని అందజేసే పెద్ద కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా భారత్ యునెస్కోకు ప్రతిపాదన చేసింది. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది నూతన పాఠకులకు పుస్తకాలు లభ్యమయ్యేట్లు చేయాలని ముఖ్యంగా పురోగమించిన రాజ్యాలలో లభ్యమైన విజ్ఞాన శాస్త్ర సాంకేతిక శాస్త్ర విషయాలకు అత్యుత్తమ గ్రంథాలను అందజేయాలని భారతు కోరింది.

పెంకడరీ విద్యనిద్యాలయ స్థాయిల్లో శాస్త్ర విద్యాభ్యాసాన్ని మెరుగు పరచటానికి, పాఠశాల, కళాశాల స్థాయిలో సాంకేతిక విద్యాభ్యాసాన్ని మెరుగుపరచటానికి అభివృద్ధి చెందుతున్న రాజ్యాలకు సహాయమిచ్చే యునెస్కో కార్యక్రమాన్ని నడిపించాలని భారత్ కోరింది.

పారిస్‌లో యునెస్కో కార్యవర్గం సమావేశాలను జరిపినప్పుడు శ్రీ పి. ఎన్. కృపాల్ ఈ మాటలు చేశారు. సమావేశాలు ఈ వారంలో ఆరంభమైనాయి. కార్యవర్గం సభ్యులైన శ్రీమతి ఇందిరాగాంధీకి బదులుగా శ్రీ కృపాల్ భారత ప్రతినిధిగా సమావేశాలకు హాజరైనారు.

సెప్టెంబరు, 1964 లో జరిగే జెనీవా సమావేశంలో యునెస్కో తమ ప్రతిపాదన ఆమోదిస్తే భారత్‌వంటి రాజ్యాలకు ముద్రణా యంత్రాలు, కాగితాల సరఫరా అత్యుత్తమ సాంకేతిక గ్రంథాల రూపంలో సాంకేతిక సహాయం అందగలదని శ్రీకృపాల్ చెప్పి చెప్పటం వెల్లడి చేశారు.

1965, 1966 సంవత్సరాలకు 468 లక్షల డాలర్ల బడ్జెటుకు డైరక్టర్ జనరల్ ప్రతిపాదించిన బడ్జెటును కార్యవర్గం ఆమోదించింది.

ఆసియా సమస్యల పరిశీలనకు 1965 లో ఒక ప్రాంతీయ సమావేశం జరుగుతుందని శ్రీ కృపాల్ తెల్పారు.

ఈ ప్రాథమిక భారీ ప్రాజెక్టు తాలుకు సంబంధ సంఘం ఇచ్చిన సూచనను కార్యవర్గం ఆమోదించింది. ఈ ప్రాజెక్టు గడువు 1966 తో ముగియ నున్నది. అందువల్ల 1965 లో మేధావులంతా చేరి విశ్వ వ్యాప్తమైన ఒక కార్యక్రమాన్ని తయారు చేస్తారు. ఆ సమావేశం భారత్‌లో ఏర్పాటు కాగలదని శ్రీ కృపాల్ చెప్పారు.

ఆసియాలో శాంతి సంరక్షణ

కొలంబో సమావేశం ఉపకరించిందని రష్యా భావం

కొలంబో, నవంబరు 1: తైనా భారత్ ఎరిపిద్దు తగాదా శాంతియుత పరిష్కారం నిమిత్తం శ్రీలంక అధ్యక్షుడి కొలంబోలో జరిగిన తటస్థదేశాల సమావేశం ఆసియాలో శాంతిని కాపాడటానికి చాలా తోడ్పడిందని సోవియట్ యూనియన్ భావిస్తున్నది.

ఈ సంగతి శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే రష్యా సందర్శనానంతరం ఉభయదేశాలు సమష్టిగా చేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

శ్రీలంక ప్రభుత్వమూ, శీఘ్రించి ప్రధాని సిరిమావో బండారనాయకే అంతర్జాతీయ తగాదాల పరిష్కారానికి చేసిన దోహదాన్ని సోవియట్ యూనియన్ చాలా హర్షిస్తున్నదనీ, ఆసియాలోనూ, యావత్ప్రపంచంలోనూ శాంతిసంరక్షణకు శ్రీలంకచేసే ప్రయత్నాలకు సోవియట్ మద్దతు వుంటుందనీ కూడా ఈ ప్రకటనలో ఉల్లేఖించబడింది.

శ్రీమతి సిరిమావో కొలంబో చేరిన తర్వాత రెండు రాజధానులనుంచీ ఏకసమయంలో ఈ ప్రకటనను విడుదల చేశారు. సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ శ్రీలంక రావలసినదన్న ఆహ్వానాన్ని అంగీకరించినట్టు కూడా ఇందులో వుంది.

అండ విరిగిపడి గని కార్మికుల మరణం

హైదరాబాద్, అక్టోబరు 31: విశాఖపట్నంజిల్లా, జోడియగూడాలో త్రవ్వకము పని చేస్తూవుండగా అండ విరిగిపడి 4 గురు గని కార్మికులు మరణించినట్లు నేడు ఇక్కడి పోలీసు కార్యాలయానికి అందిన వార్తాద్వారా తెలిసింది. ఈఘటనలుగురు కార్మికులుదక్షిణదేశాల, బ్రిటిష్ గనుల ఆర్. జి. షాట్ కంపెనీ ఆధ్వర్యంలో గని విభాగములో పనిచేస్తున్నారు. ప్రమాదసమయములో వీరు మరణించినట్లు వంటయిదారులు నిర్ధారించినట్లు కూడా వర్తమానములో వుంది.



అక్టోబరు 31, నవంబరు 1 తేదీలలో న్యూఢిల్లీలో గవర్నర్ల సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన వివిధరాష్ట్రాల గవర్నర్లను, రాష్ట్రపతి ఉపరాష్ట్రపతులను ఈ చిత్రంలో చూడవచ్చు.

తండ్రికి మరణశిక్ష

ముగ్గురు బిడ్డలను హత్యచేసిన నేరం

కామ్లూప్, నవంబర్ 1: మే 18 వ తేదీన తన ముగ్గురు కుమారులను హత్య చేశాడనే ఆరోపణపై రామ్ ప్రసాద్ అనే ఒక మెకానిక్‌కు అదనపు సెషన్ జడ్జి శ్రీ ఎచ్. సి. త్యాగి నిన్న మరణశిక్ష విధించారు. రామ్ ప్రసాద్ వయస్సు 35 సంవత్సరాలు.

కైలాస్-8 ఏళ్ళు, కరుణ-18 మాసాలు రాజు-6 మాసాలు-అనే తన ముగ్గురు పిల్లలను నిందితుడు బహు దారుణంగా హత్య చేశాడని నేరారోపకులు పేర్కొన్నారు.

నిందితుని భార్య మరొకవ్యక్తితో అక్రమ సంబంధంపెట్టుకొని భర్తను విడిచిపెట్టి పోయింది. నిందితుడు భార్యను తిరిగి రమ్మనిమని కోరాడు. అయినా ఆమె రాలేదు. పిల్లలను ముగ్గురినీ చంపుతానని బెదరించాడు. అతడు అంతపని చేస్తాడని ఆమె అనుకోలేదు.

ఆటుతరువాత నిందితుడు పిల్లలనుముగ్గురినీ గదిలో పెట్టి తలుపు గడియబిగించి కత్తితో ఒక్కొక్కబిడ్డను మహాదారుణంగా పొడిచి చేశాడు.

పిల్లల కేకలువిని యిరుగుపొరుగు వారు పోలీసులు గదితలుపులు బద్దలుకొట్టి లోపలకు చొరబడ్డారు. రక్తపు మరకలున్న కత్తి అతని చేతిలో కనిపించింది. వెంటనే అతనిని అరెస్టుచేసి తీసుకొని వెళ్ళారు.

రైలే ఉద్యోగివిడ్డోలు విందు

మద్రాస్, నవంబరు 1: రైల్వే ఉద్యోగులు అక్టోబరు 31 వ తేదీన దాన్సప్రకాష్‌లో రైల్వే పోర్టు జాయింటు (రైల్వేకార్మిక ట్రాఫిక్ జనరల్ యూనియన్) అధ్యక్షులు అయిన శ్రీ కె. ఎస్. దాస్‌కు గౌరవార్థం విందు చేశారు.

62 63 జాతీయాదాయం రు 13350 కోట్లు

ఆ క్రితం ఏడాదికంటే 2 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబర్ 2:

1962-63 లో జాతీయాదాయం 1961-62 లో కన్నా 2 శాతం పెరిగినట్టు కేంద్ర గణాంకసంస్థ అత్యవసరంగా తయారు చేసిన అంచనాలనుబట్టి తెలుస్తున్నది. 62-63 జాతీయ ఆదాయం రు 13350 కోట్లు.

1961-62 లో జాతీయాదాయాన్ని గురించిచేసిన ప్రాథమిక అంచనా రు 13,020 కోట్లు (1948-49 ధరల చొప్పున) దానినిప్పుడు రు 13,090 కోట్లుగా కొంత పరకు సవరించారు ప్రాథమికఅంచనా 1960-61 లో చేసిన రు 13,750 కోట్ల అంచనా కన్నా 2·1 శాతం ఎక్కువగా ఉన్నది. సవరించిన సంఖ్య 2.7 శాతం పెరుగుదలను చూపుతున్నది.

1962-63 జాతీయాదాయాన్ని రు 13,350 కోట్లుగా అంచనావేశారు. ఇది 1961-62 ప్రాథమిక అంచనకన్నా 2.5 శాతం అధికం, సవరించిన అంచనాకన్నా 2 శాతంఅధికం. వ్యవసాయోత్పత్తి అంచనాల్లోని సవరింపులవల్ల ప్రాథమిక అంచనా, సవరింపు అంచనాల్లో లేదా కనబడుతున్నది.

ప్రస్తుత అంచనాలు తాత్కాలికమైనవి. ఇవ్వే ఏడాది ప్రారంభంలో జాతీయాదాయాన్ని గురించి ఒక వార్షికనివేదిక వెలువడుతుంది. అందులో ఈ అంచనాలు సవరింపబడవచ్చును

1962-63 జాతీయాదాయం గతంలో కన్నా కొద్దిగా పెరుగటానికి కారణం 1962-63 లో వ్యవసాయోత్పత్తి గత సంవత్సరంలో కన్నా 2.1 శాతం తగ్గటం అయితే 1962-63 లో ఇతర రంగాలలో ఉత్పత్తి గతంలో కన్నా 4.5 శాతం పెరిగింది.

15 బస్తాల పంచదార స్వాధీనం

మద్రాస్, నవంబరు 2: దిండివనం తీసుకొనివెళ్ళటానికి గాను రాత్రికు ఎక్కిస్తూ వుండగా నేడు పోలీసులు కీళాక్కులో 15 బస్తాల పంచదారను స్వాధీనము చేసుకొన్నారు. దిండివనము వర్తకులు ఇద్దరిని, వారి గుమాస్తాను, క్లీనరను పంచదార కంట్రోలు చట్టాలు ఉల్లంఘించారని నిర్బంధములో తీసుకున్నారు.

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు

అగ్రరాజ్యాలకు భారత్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, నవంబరు 2: నైరుతి ఆఫ్రికాపట్ల తన విధానాలను మార్చుకోవేందుకు బలవంతం చెయ్యడం నిమిత్తం దక్షిణాఫ్రికాపై అర్థిక రాజకీయాది ఆంక్షలు విధించవలసిందనీ సభ్యత్వ రాజ్యాలన్నింటిని నిన్న అభ్యర్థించింది.

ఈ ఆంక్షలు దక్షిణాఫ్రికాకు బలంగా తగలాలి అంటే అగ్రరాజ్యాలు కఠినతరాలంటూ వీటి సహకారాన్ని భారత్ ప్రత్యేకంగా అర్థించింది.

నైరుతి ఆఫ్రికాకు సంబంధించిన ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ ప్రభుష్ చంద్ర మిశ్రా మాట్లాడుతూ సమితి 17 ఏళ్ళుగా పరిశీలనలు జరుపుతున్నప్పటికీ, 65 తీర్మానాలు చేసినప్పటికీ నైరుతి ఆఫ్రికా సమస్య పరిష్కారం కాలేదని, ఇందుకు బాధ్యత పూర్తిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వానిదేనని అన్నారు.

సువిశాల ప్రాంతాన్ని కలుపుకొనడమే దక్షిణాఫ్రికా ఉద్దేశమై వున్నదన్నారు

దక్షిణాఫ్రికా అధికారాన్ని రద్దుచేయడానికి న్యాయశాస్త్రరీత్యా, రాజకీయంగా కూడా సమితికి హక్కు వున్నప్పటికీ ఇథియోపియా, లైబీరియాలు దక్షిణాఫ్రికాపై ప్రసంచ న్యాయస్థానానికి ఫిర్యాదు చేసినందువల్ల స్వప్రయోజనానికి తీసుకోవడం తగదని భారత్ అభిప్రాయపడుతున్నదన్నారు.

హైదరాబాదు సమీపంలో

'ఎలెక్ట్రానిక్ ట్రాన్స్‌స్టిటర్' బాల్ బేరింగ్ ఫ్యాక్టరీల స్థాపన

ఏర్పాట్లు జరుగుతున్నవని పరిశ్రమల మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య ప్రకటన

(స్వకీయ విలేఖరి) వరంగల్, నవంబరు 3:

హైదరాబాద్ సమీపంలోని చంద్రాయనగుట్టవద్ద రు 9 కోట్ల ఖర్చుతో, రష్యాప్రభుత్వ సహకారముతో "ఎలెక్ట్రానిక్ ట్రాన్స్‌స్టిటర్ ఫ్యాక్టరీ" ని నెలకొల్పుతున్నాము. హైదరాబాద్ సమీపంలోని మౌలాలీవద్ద రు 3 కోట్ల ఖర్చుతో "బాల్ బేరింగ్ ఫ్యాక్టరీ" ని స్థాపించేందుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థకు, ఒక జపాన్ సంస్థకుమధ్య ఏర్పాట్లు జరుగుతున్నవి, అని రాష్ట్రపరిశ్రమలమంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నిన్న ఇక్కడి పత్రికావిలేకరులకు చెప్పారు.

మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఇంకా యిలా అన్నారు: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైనవి నలు పరిశ్రమలు నెలకొల్పబడుతున్నవి. హైదరాబాద్ సమీపంలో భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, సింథెటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ నెలకొల్పబడుతున్నవి. ఇంకా 5 కోట్ల ఖర్చుతో హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ హైదరాబాద్ సమీపంలో నెలకొల్పబడుతుంది. భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీకిగాను కేటాయించిన మొత్తమును రు 40 కోట్లనుండి రు 60 కోట్లకు ప్రభుత్వము పెంచినది. సింథెటిక్ డ్రగ్ ఫ్యాక్టరీకిగాను రు 20 కోట్లు మంజూరు చేయబడినది. హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీ స్థాపనకు అవసరమైన భూమిని రాష్ట్రప్రభుత్వము ఈనెలకే మంజూరుచేసినది.

ఎలెక్ట్రానిక్ ట్రాన్స్‌స్టిటర్ ఫ్యాక్టరీ మిగ్ విమానాల అవసరాలను తీరుస్తుంది. కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణము ఈ దిశాని పూర్తవుతుంది.

జాండు
అశోకారిష్ట
ఆరోగ్యముగా వున్నా
అనారోగ్యముగా వున్నా
స్త్రీలకు వరప్రసాదిని
Telu.63-64

బిన్నీ వారు మాత్రమే సమర్పింప కల్గుతున్నారు అనేక రకరకాల అందమైన బట్టలను



కొరోలిన్—ఎప్పుడు అందంగా ఉండే షర్టింగ్

కాట్స్‌వాల్—చెక్కులు, అడ్డకాలు, టార్టానులు. మరియు లేత వాయలలో

"బెరిలిన్" సూట్ సూటింగ్‌లో తీవిగా



పెడిగ్రీ—ఇంపైనది, మన్నేది, మడతలు పోనిది

ప్రతి సంవత్సరము బిన్నీ సంఘము 85 మిలియను మీటర్ల పైబడి ఈ క్రింది బట్టలను ఉత్పత్తిచేసి అమ్ముతూంది:	
నూలు షర్టింగులు	సేవెలిన్, కాంకరర్, గ్రాండెల్లా, సింథసీ, గోల్డు స్ట్రాండర్డ్, కొరోలిన్, మెలోరిన్ మరియు సుర్జెల్లా.
నూలు సూటింగులు	కాడ్‌సల్, గాల్డీన్ క్రిల్, లాకెస్ట్రా, మీడియమ్ మరియు సైన్ టస్సూరియు.
మడతలుపోని అల్లు మరియు సూటింగులు	పిడుస్ట్రా, హానావా మరియు పెరెగ్రినీ.
"బరిలిన్" (డ్రస్‌కై అల్లుల)	స్పైర్, నపాతీ
ఉన్ని/సూటు	కాట్స్ వాల్ మరియు ఆంగోలా.
పెరిలిన్/సూటు	సూటింగ్
"పెరిలిన్"/ ఉన్ని	వార్సిటీ సూటింగ్.
రెయాన్/ సూటు	అర్డ్‌లిన్ మరియు పెడిగ్రీ సూటింగులు.
అప్పుడైన ఉల్లాలు	కాన్టెట్, ఏపాన్ మరియు మృదువైన ఉల్లా చీరలు, షర్టింగులు, దోవతులు మరియు అలగ వస్త్రములు.
ఇంట్లో కావలసిన అల్లు	దుప్పట్లు, పెద్ద తువ్వాళ్లు, హాక్‌బాక్ తువ్వాలు గుడ్డ మరియు ఎత్తియెత్తైలు.
సాధారణ ఉపయోగానికి అల్లు	చదువచేసిన, బాటీ & రంగు ప్రింట్లు సెమ్మిలన్, బాటీ షర్టింగ్, కేసమెంట్ అల్లు. కేబిల్‌కార్డ్, బెడ్‌షీట్‌కార్డ్, సూపా లాంగ్ క్లాత్, H9 రగ్గు మరియు కాన్వాస్.
బిన్‌టెక్స్ తేనేత బట్టలు	షర్టింగులు, చీరలు, లుంగీలు, స్కర్ట్ ఉల్లా, తువ్వాళ్లు, దుప్పట్లు, పర్నిషింగ్ అల్లులు, బల్ల గుడ్డలు, చేతిగుడ్డలు, కేసమెంట్ బట్ట వగైరా.

ముద్దులొచ్చే ముచ్చెం మూడు: (ఎడమ నుండి కుడికి) అసలు సిల్కు చీర. ఏయస్టా & బిన్‌టెక్స్ నూలుచీర.

మీకు కావలసిన బిన్నీ బట్టలు మరియు బిన్‌టెక్స్ తేనేత బట్టలు మాఅనుమతిపొంది ఈ సైన్ బోర్డును ప్రదర్శించే బిన్నీ స్టాకిస్టులవద్ద కొనండి.

BINNY'S FABRICS
BINNY & CO. (MADRAS) LTD.

ముఖ్య సూచన: జాగ్రత్తతో ఉతుకుతే రంగు దిగక బట్టలు మన్నుతాయి - ఉడక పెట్టవద్దు - రెంటికి అపాయము.

బిన్నీ-బట్టలకు పెట్టినదిపేరు

TWT/BY/2180

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ లిమిటెడ్, ది బెంగుళూరు వూలెన్, కాటన్ & సిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్, బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారికాలు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703.